జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 144 విశాఖపట్నం మంగళవారం 08 ఫిబ్రవరి 2022 8 పేజీలు వెల : 5.00

# కాంగ్రెసోళ్లకు నేనంటే ప్రాణం..

## నన్ను తలవకుండా ఒక్క క్షణం కూడా ఉండలేరు: లోక్‌సభలో ప్రధాని విమర్శలు



ఢిల్లీ: జనవరి 31న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవిద్ ప్రసంగంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఉభయ సభల్లో (లోక్‌సభ, రాజ్యసభ) 12 గంటలకు పైగా చర్చ జరిగింది. నేడు లోక్‌సభలో ధన్యవాద తీర్మానంపై చర్చకు ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం ఇచ్చారు. బడ్జెట్ సెషన్ మొదటి వారంలో 15 గంటల 17 నిమిషాల పని వ్యవధిని పూర్తిగా ఉపయోగించారు. 100 శాతం సభలు జరిగాయి. రాజ్యసభలో ధన్యవాద తీర్మానంపై చర్చలో ఇప్పటివరకు 26 మంది సభ్యులు పాల్గొన్నారు. ఇప్పటివరకు మొత్తం ఏడు గంటల 41 నిమిషాలపాటు చర్చ జరిగింది. ఇందుకోసం సభ మొత్తం 12 గంటల సమయాన్ని నిర్ణయించింది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, "కరోనా కాలం తరువాత, ప్రపంచం కొత్త వ్యవస్థల వైపు వేగంగా కదులుతోందని అన్నారు. ఇది ఒక మలుపని, భారతదేశం ఈ అవకాశాన్ని వదులుకోకూడదని పిలుపునిచ్చారు. పేదలు కూడా మిలియనీర్ల కేటగిరీలో చేరారు.. పేదలు కూడా లక్షపధికారుల వర్గంలోకి వచ్చారని ప్రధాని మోదీ అన్నారు. పేదల సంతోషమే దేశానికి బలాన్ని ఇస్తుంది. పేదల ఇంట్లో గ్యాస్ కనెక్షన్ ఉంది. టాయిలెట్ ఉంది. నిరుపేద తల్లి పొయ్యి పొగ నుంచి విముక్తి పొందిందని పేర్కొన్నారు.

(మిగతా 2లో..)

# రామానుజ సహస్రాబ్ది వేడుకల్లో పాల్గొన్న జగన్

హైదరాబాద్: శంషాబాద్‌లోని ముచ్చింతల్ ఆశ్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సందర్శించారు. పంచ కట్టుతో వచ్చిన జగన్ ఉత్సాహంగా రామానుజ సహస్రాబ్ది వేడుకల్లో పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, మై హోమ్స్ అధినేత జూపల్లి రామేశ్వరరావు ఆయనకు స్వాగతం పలికారు. ఈ నెల ఐదున ప్రధాని ప్రపంచానికి అంకితం చేసిన సమతామూర్తిని జగన్ త్రిదండి చినజీయర్‌తో కలిసి సందర్శించుకున్నారు.




**సీఎం జగన్‌పై చినజీయర్ స్వామి ప్రశంసలు**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చినజీయర్ స్వామి ప్రశంసలు కురిపించారు. సీఎం జగన్ నిబద్ధతను చూసి ఆశ్చర్యపోయానన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యను అందిస్తున్న వైఎస్ జగన్‌ను అభినందిస్తున్నానని చినజీయర్ స్వామి తెలిపారు. ప్రతీ పాలకుడు అందరినీ సమానంగా చూస్తూ వారి అవసరాలను గుర్తించి వాటిని పూర్తి చేయాలన్నారు. విద్య, వయస్సు, ధనం, అధికారం నాలుగు కలిగి ఉన్నవారు ఇతరుల సలహాలు తీసుకోరు.

(మిగతా 2లో..)

## వైసీపీ అధికారంలో ఉండడానికి ప్రత్యేక హోదానే కారణం: విజయసాయిరెడ్డి



ఢిల్లీ: ఏపీ ప్రత్యేక హోదా అంశంపై కేంద్రం వైఖరి సరికాదని ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు. కుంటిసాకులు చెప్తూ కేంద్రం కాలయాపన చేస్తోందన్నారు. కేంద్రం ఏపీ నికర రుణ సేకరణ పరిమితిని తగ్గించడం రాష్ట్రం పట్ల సవతి తల్లి ప్రేమకు నిదర్శనమన్నారు. వైసీపీ అధికారంలో ఉండడానికి ప్రత్యేక హోదానే కారణమన్నారు. ప్రత్యేక హోదా సాధన కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. హోదాపై వైసీపీ పోరాడడం లేదని ప్రతిపక్షాల దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. విభజన చట్టంలో లేకున్నా ఉత్తరాఖండ్‌కు హోదా కల్పించారని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, బీజేపీయేతర రాష్ట్రాలకు మరో న్యాయమా? అని ఆయన ప్రశ్నించారు.

# జగనన్న చేదోడు రెండో విడత నగదు జమ..

## వారి బ్యాంకు ఖాతాల్లో రూ. 10 వేలు




అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారు. ఆర్థికంగా ఆదుకునేందుకు రకరకాల పథకాలను ప్రవేశపెడుతూ అండగా నిలుస్తున్నారు. రైతులు, పేదలు, విద్యార్థులు, నాయీ బ్రాహ్మణులు ఇలా అన్ని వర్గాల వారికి మేలు జరిగే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఇక రజక, నాయీ బ్రాహ్మణ, దర్జీల సంక్షేమం కోసం తీసుకువచ్చిన జగనన్న చేదోడు పథకం కింద రెండో విడత నగదు లబ్దిదారుల ఖాతాల్లో మంగళవారం జమ కానుంది. వీరికి ఈ పథకం కింద ఏటా రూ. 10వేల చొప్పున ప్రభుత్వం జమ చేయనుండగా.. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బటన్ నొక్కి నగదు బదిలీ చేయనున్నారు. ఈసారి ఈ పథకం కింద 1.46 లక్షల

(మిగతా 2లో..)

# సూర్యాపేటలో ఘోర ప్రమాదం



సూర్యాపేట : సూర్యాపేటలో ఘోర ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. సూర్యాపేట కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ దగ్గర లారీకి వెల్డింగ్ చేస్తుండగా గ్యాస్ ట్యాంకర్ పేలి ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో ఇద్దరు మృతి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. క్షతగాత్రులను హాస్పిటల్ కు తరలించి, చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## పార్లమెంట్‌లో సొమ్మసిల్లిపడిపోయిన పిల్లి సుభాష్ చంద్రబోస్



ఢిల్లీ: వైసీపీ రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ పార్లమెంట్‌లో సొమ్మసిల్లి పడిపోయారు. బీపీ, షుగర్ ఒక్కసారిగా పడిపోవడంతో ఆయన కళ్లు తిరిగి పడిపోయారు. అప్రమత్తమైన సహచర ఎంపీలు వెంటనే స్ట్రెచర్ తెప్పించి ఆయన్ను రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోంది. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యవర్గాల ద్వారా తెలిసింది.

# రెండు వారాల్లో ఆ జంట టవర్లను కూల్చేయండి: సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ: నోయిడాలోని సూపర్‌టెక్ ఎమరాల్డ్ కోర్టు ప్రాజెక్టులో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిర్మించిన జంట టవర్ల కూల్చివేత పనులను రెండు వారాల్లో మొదలుపెట్టాలని భారత అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. నోయిడాలోని సెక్టార్ 93లో ఉన్న ఎమరాల్డ్ కోర్టులోని 40 అంతస్తుల ఈ టవర్లలో ఫ్లాట్లు బుక్ చేసుకున్న వారికి సొమ్ము వెనక్కి ఇవ్వాలని జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ సూర్య కాంత్‌లతో కూడిన ధర్మాసనం ఇది వరకే సూపర్ టెక్ లిమిటెడ్‌ను ఆదేశించింది. 72 గంటల్లోపు అన్ని ఏజెన్సీలతో సమావేశమై టవర్ల కూల్చివేతకు సంబంధించి షెడ్యూల్‌ను ఖరారు చేయాలని నోయిడా అథారిటీ ఎగ్జిక్యూటివ్ అధికారిని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని నోయిడా అథారిటీ మూడు రోజుల్లో కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. ఈ టవర్లలో ఫ్లాట్లు బుక్ చేసుకున్న 38 మంది తాము చెల్లించిన సొమ్మును వెనక్కి ఇచ్చేలా డెవలపర్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లను ఇది వరకే విచారించిన కోర్టు వారికి ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఆదేశించింది. ఈ ట్విన్ టవర్లను అక్రమంగా నిర్మించినట్టు గుర్తించిన సుప్రీంకోర్టు గతేడాది ఆగస్టు 31నే వీటిని కూల్చివేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాల నేపథ్యంలో కూల్చివేత ఏజెన్సీతో ఒప్పందం

(మిగతా 2లో..)

## భద్రత కల్పించినా ఒవైసీనే నిరాకరించారు: అమిత్‌షా



న్యూఢిల్లీ: ఎంఐఎం చీఫ్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి కేంద్రం భద్రత కల్పించినా ఆయనే నిరాకరించారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాజ్యసభకు తెలిపారు. యూపీలోని మీరట్‌లో ఒవైసీ కారుపై దుండగులు ఇటీవల కాల్పులు జరిపిన ఘటన సంచలనం సృష్టించింది. దీనిపై అమిత్‌షా రాజ్యసభలో ఒక ప్రకటన చేస్తూ, ఘటన జరిగిన వెంటనే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నుంచి నివేదిక తెప్పించుకున్నామని చెప్పారు. దీనికి ముందు కేంద్ర భద్రతా సంస్థల సమాచారం మేరకు ఒవైసీకి భద్రత కల్పించాలని కేంద్రం ఆదేశించినట్టు చెప్పారు. అయితే, అందుకు ఒవైసీ ఇష్టపడలేదని, ఢిల్లీ, తెలంగాణ పోలీసులు ఆయనకు భద్రత కల్పించేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ అవి ఫలించలేదని చెప్పారు. దీంతో ఒవైసీ భద్రతను మరోసారి అంచనా వేసి ఒక బుల్లెట్ ప్రూవ్ కారు, జడ్ కేటగిరి సెక్యూరిటీ కేటాయించామని తెలిపారు. అప్పుడు కూడా ఒవైసీ నిరాకరించినట్టు సభకు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కల్పించిన భద్రతకు ఒవైసీ సమ్మతించాలని విజ్ఞప్తి చేశారు. ఒవైసీపై కాల్పుల ఘటన జరిగిన వెంటనే తక్షణ చర్యలు చేపట్టామని, ఆ ఘటనతో ప్రమేయం ఉన్న ఇద్దర్ని అరెస్టు చేశామని, లైసెన్స్ లేని రెండు పిస్తోళ్లు, ఒక ఆల్టో కారు వారి నుండి స్వాధీనం చేసుకున్నామని అమిత్‌షా తెలిపారు. ఫోరెన్సిక్ టీమ్ సైతం సాక్ష్యాలను సేకరించిందని అన్నారు.

## అఖిలేష్ గెలవాలని కోరుకుంటున్నా: మమత



కోల్‌కతా: కీలకమైన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ గెలవాలని తాను ఆకాంక్షిస్తున్నట్టు తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. కోల్‌కతాలో సోమవారంనాడు మీడియాతో ఆమె మాట్లాడుతూ, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌కు ప్రజలు మద్దతిస్తే, అఖిలేష్ ఈ ఎన్నికల్లో గెలిచే వీలుందని అన్నారు. యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీకే తమ మద్దతు ఉంటుదని ఇప్పటికే ప్రకటించిన మమతా బెనర్జీ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం యూపీలో టీఎంసీ పోటీ చేస్తుందని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీకి మద్దతు ప్రకటించడంతో పాటు సోమ, మంగళవారంలో రెండ్రోజుల పాటు యూపీలో ఆమె పర్యటించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం అఖిలేష్ యాదవ్‌తో కలిసి సమాజ్‌వాదీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమె పాల్గొంటారు. సమాజ్‌వాదీ పార్టీకి మద్దతివ్వాలని ఈ సందర్భంగా ప్రజలను కోరనున్నారు. యూపీలో తొలి విడత పోలింగ్ ఈనెల 10న జరుగనున్న నేపథ్యంలో మమత యూపీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకోనుంది. 403 సభ్యుల యూపీ అసెంబ్లీకి ఏడు విడతల్లో పోలింగ్ జరుగనుంది. మార్చి 7వ తేదీతో పోలింగ్ ప్రక్రియ ముగుస్తుంది. మార్చి 10న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.



# తేనెటీగల పెంపకం రైతులకు లాభదాయకం

**మంచి వ్యవసాయ పద్ధతులు విస్తరించడంతో అధికారులుఉదాసీనత పనికిరాదు**

**యం.శివశంకర్, ప్రధాన కార్యదర్శి, రైతు సమాఖ్య**



అనంతపురం : మంచి వ్యవసాయ ఫలసాయపద్ధతులను రైతులకు చేరువ చేయడంలో ప్రభుత్వం ఉదాశీనత వైఖరి పనికి రాదని డా. యం. సురేష్ బాబు, గౌతమ్ బుద్ధావ్యవసాయ సమాఖ్య అధ్యక్షులుతెలిపారు. హార్టికల్చర్ కు అనంతపురం జిల్లా ప్రసిద్ధి చెందింది. చీని, బొప్పాయి, దానిమ్మ,జామ, సపోటా, కళింగర, దోస విస్తారంగా పండిస్తున్నారు. భూమి పైన తేనెటీగ లేకపోతే మానవ మనుగడ అంతరించి పోతుందన్నజ్ఞానం ఇక్కడి అధికారులకు లేకుండా పోయిందనిబాయినేని నాగేంద్ర ప్రసాద్ అన్నారు. తేనెటీగల పెంపకానికి రైతులకు, నిరుద్యోగులకు తక్షణమే తర్ఫీదు ఇచ్చి పెద్ద ఎత్తున తేనె సేకరణ కేంద్రాలు, మంచి దిగుబడి ఇచ్చికెమికల్ ఫార్మింగ్ తగ్గించే విధంగా రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయవ్యవసాయానికి పెద్ద ఎత్తున పెంపొందించాలి.తేనెటీగల పెంపకం వల్ల ఉపయోగాలు :తేనెటీగల పెంపకం తో ఎంతో మందికి ఉపాధి లభిస్తుంది. తేనెటీగలు పరపరాగ సంపర్కం చేస్తాయి. దీంతో పైరులో ఫలదీకరణ జరిగిఅధిక దిగుబడులు వస్తాయి.గృహ వైద్యానికి తేనె దివ్యౌషధంగా ఉపయోగపడుతుంది. ఇందుకుభారీపెట్టుబడులుఅవసరం లేదు.నిర్వహణకు ఎక్కువ శ్రమించాల్సిన అవసరం లేదు. తేనె పరిశ్రమ వ్యవసాయ పనులకు అడ్డురాదు. విరామ సమయంలో చేసుకోవచ్చు.సొంత భూమి ఉండాల్సిన అవసరం లేదు.పెంచే ప్రదేశం చుట్టూ పూలు పండ్ల తోటలు ఉంటే చాలు.

తేనెటీగల పెంపకం వ్యవసాయాధార పరిశ్రమ. రైతులు అదనపు ఆదాయం కోసం తేనెటీగల పెంపకాన్ని చేపట్టవచ్చు. తేనెటీగలు పువ్వులలో మకరందాన్ని తేనెగా మార్చి, తేనెపట్టు అరలలో నిల్వ చేసుకుంటాయి. అడవుల నుంచి తేనె సేకరించడమనేది ఎప్పటి నుంచో వున్నదే. తేనెకు దాని ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ పెరుగుతుండడంతో, తేనెటీగల పెంపకం లాభసాటి పరిశ్రమగా మారింది. తేనెటీగల పెంపకం నుంచి లభించే విలువైన ఉత్పత్తులలో తేనె, మైనము ముఖ్యమైనవి.

**ఆదాయమార్గంగా తేనెటీగల పెంపకం – ప్రయోజనాలు**

తేనెటీగల పెంపకానికి కొద్దిపాటి పెట్టుబడి, వనరులు, సమయం చాలు

తేనెటీగల పెంపకానికి, మైనం తయారీకి వ్యవసాయపరంగా ఎలాంటి విలువలేని స్థలమైనా చాలు మరి ఏ ఇతర వ్యవసాయ పరిశ్రమ కన్నా కూడా, తేనెటీగల పెంపకానికి అతి కొద్దిపాటి వనరులు సరిపోతాయి.

తేనెటీగల పెంపకం పర్యావరణం పై సానుకూల ప్రభావం చూపుతుంది. పూలుపూచే మొక్కలలో పరాగ సంపర్కానికి తేనెటీగలు ఎంతగానో తోడ్పడతాయి. ఆ విధంగా, ప్రొద్దుతిరుగుడు వంటి పంటలలో, వివిధ పండ్ల జాతులలో అధిక దిగుబడికి తేనెటీగల పెంపకం దొహదం చేస్తుంది.

తేనె చాల రుచికరమైన, అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థం, తేనె పట్టుకోసం అడవులలో తేనెటీగలను వేటాడడం పాత పద్ధతి, ఈ పద్ధతిలోఎన్నెన్నో తేనెటీగల సమూహాలు నాశనమైపోయేవి. ఇళ్ళ వద్దనే పెట్టెలలో తేనెటీగలను పెంచి, తేనేను సేకరించడం వల్ల తేనెటీగల వినాశనాన్ని నివారించవచ్చు.

తేనెటీగల పెంపకాన్ని ఎవరికి వారుగాకాని, బృందాలుగాకాని చేపట్టవచ్చు.

తేనెకు, మైనానికి మార్కెట్లో చాల గిరాకీ వుంది.

తయారీ విధానం

తేనెటీగలను పొలంలో లేదా ఇంటి వద్ద పెట్టెలలో పెంచవచ్చు.దేశంలో తేనెటీగల జాతులు నాలుగు రకాలు గాఉన్నవివిసనకర్ర పట్టు,కొండ తేనెటీగలు,పుట్ట తేనెటీగలు, ఐరోపా తేనెటీగలు(ఏపీష్ మెల్లిఫెరా).

మొదటి రెండు తేనెటీగలు క్రూర స్వభావం కలది. వీటి పెంపకం ప్రమాదకరం. కనుక పుట్టతేనె ఈగల(ఏపీష్ సేరానా ఇండికా) పెంచుతున్నారు. వీటి ద్వారా సంవత్సరానికి 3 నుంచి 10 కిలోల తేనె లభిస్తుంది.

తేనెటీగల పెంపకానికి కావలసిన పరికరాల:తేనెపెట్టె(హైవ్)ఇదిపొడవుగావుండేఒక చెక్క పెట్టె. దీని పై భాగం నుంచి కింది వరకు పొడవైన అనేక పెట్టెలువుంటాయి. ఈ పెట్టె కొలతలుసుమారుగాఇలా వుంటాయి. పొడవు 100 సెంటీ మీటర్లు, వెడల్పు 45 సెంటీ మీటర్లు,ఎత్తు25సెంటీ మీటర్లు, మందం 2 సెంటీ మీటర్లు, తేనేటీగలు రావడానికి, పోవడానికి వీలుగా ఈపెట్టెకుఒక్కొక్కటి ఒక సెంటీ మీటరు వెడల్పు కలిగిన రంధ్రాలువుంటాయి. పెట్టెకు పైనపట్టెలబిగింపు ఈ రంధ్రాలుమూసుకుపోనివిధంగావుండాలి.పట్టెలుపెట్టె కింది వరకువుండాలి. ఎక్కువగా తేనెటీగలుపట్టితే, ఆ బరువును తట్టుకునే విధంగాపట్టెలు1.5 సెంటీ మీటర్ల మందంతోవుండాలి. పెట్టెలో తేనెటీగలు తిరగడానికి ఇరుకుగా వుండకుండా, పెట్టెకు పెట్టెకు మధ్య కనీసం 3.3 సెంటీ మీటర్ల ఎడంవుండాలి. తక్షణమే జిల్లా హార్టికల్చర్ అధికారులు ప్రతి ఔత్సాహిక రైతుకు తేనె పెట్టెలు సమకూర్చాలి అలాగే తేనే సేకరణకురైతు సమాఖ్యలను ఏర్పాటుచేసి నిరుద్యోగులకు ఈ పథకం దోహదపడేట్లు జిల్లా అధికారులు చూడాలి అని రైతు సమాఖ్య కార్యదర్శి ముచ్చుకోట శివశంకర్ ప్రభుత్వాన్ని కోరారు.

## జంగా మహేష్ ఆచూకీ లభ్యం



రాజమండ్రి : ప్రజాపాలన ప్రతినిధి: గడిచిన జనవరి నెల సోమవారం ఇంటి నుంచి కనిపించకుండా పోయిన జంగా మహేష్ అనే బాలుడి ఆచూకీ చివరకు లభించింది. ఒక సినిమా ప్రభావంతో కంబాల చెరువు ప్రాంతానికి చెందిన మహేష్ ఇటీవల కనిపించకుండా వెల్లిపోయాడు. ఆ బాలుడి తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలని రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి కలిసి కోరారు. దీనితో వివరాలతో కూడిన ఫోటోను రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలా రెడ్డి వాట్సప్, ఫేస్ బుక్ తదితర సోషల్ మీడియాలో బాగా వైరల్ చేయించి, ఆ బాలుడి ఆచూకీ తెలిసిన వారు తమకు తెలియ చేయాలని కోరారు. గుర్తు తెలియని వ్యక్తులు సదరు బాలుడిని కిడ్నప్ చేసి ఉంటారన్న అనుమానంతో అలాగే స్థానిక పోలీసులకు కూడా సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మహేష్ తణుకులో ని ఒక బేకరీ లో పని చేస్తున్నట్టు సమాచారం వచ్చింది. అతడి చిన్నాన్న, తాతయ్య తణుకు వెళ్లి మహేష్ ను తీసుకుని రాగ మేడపాటి షర్మిలా రెడ్డి మహేష్ ను స్థానిక పోలీసులు ద్వారా అతడి తలిదండ్రులకు అప్పగించారు. కాగా మహేష్ తిరిగి తమ వద్దకు చేరడంతో మహేష్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసి మేడపాటి షర్మిలా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## మాతృమూర్తి రమభాయ్ అంబేద్కర్ 124 జయంతి వేడుకలు




రాజమహేంద్రవరం ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక జాంపేటలో ఉన్న ప్రభుత్వ ఎస్సి బాలికల వసతి గృహాంలో మాతృమూర్తి రమబాయ్ అంబేద్కర్ 124 జయంతి వేడుకలు జరిగినవి, ఈ కార్యక్రమనికి ప్రముఖ దళిత నాయకుడు కోరుకొండ చిరంజీవి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎల్ ఐ సి ఎస్సి ఎస్టీ ప్రధాన కార్యదర్శి సమ్మతం గనెయ్య మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ జీవితంలో చాలా కష్టలు అనుభవిస్తూ, అంబేద్కర్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తు మహిళలందరికి ఒక మార్గదర్శిగా, ఉత్తమ గృహిణిగా నిలిచారు మరియూ ఆమె ఏనాడూ కుటుంబం నడపటం కష్టంగా భావించలేదు, సరికాదా తిరిగి అంబేద్కర్ విద్యకు తన పనితో ఆర్థిక సహాయం అందించేవారు. తదుపరి బాలికలకు పెన్స్, స్వీట్స్ పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ దళిత ఉద్యమ నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్ర ప్రసాద్, కోరుకొండ మురళి కృష్ణ, ఎం పి డీ కృపవరం, నక్క సోమేశ్వరవు, పులిదిండి ఆనంద్ కుమార్, వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీమతి ప్రభావతి, మరియు సిబ్బంది తదితరులు పాల్గొని ఈ కార్యక్రమను విజయవంతం చేసినారు

## ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మంతెన



ఉండి, ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉండి మండలం కలిగొట్ల గ్రామంలోని శ్రీ పార్వతి సమేత భీమేశ్వరస్వామి వారి దేవాలయ పునః ప్రతిష్టా మహోత్సవంలో సోమవారం ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు మాజీ శాసనసభ్యులు వేటుకూరి వెంకట శివరామరాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మంతెన రామరాజు మాట్లాడుతూ ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన గ్రామ పెద్దలకు, ఆడపడుచులకు అభినందనలు తెలియజేశారు. సుమారు 300 నుంచి 400 సంవత్సరాల చరిత్ర కలిగి మన పూర్వీకులు నిర్మించిన ఆలయాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహాయ సహకారాలతో నూతనంగా పునర్నిర్మించడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆలయ పునర్నిర్మాణానికి రూ. 45 లక్షలు మంజూరు చేయగా గ్రామస్తులు ముందుకు వచ్చి కోటి రూపాయల విరాళం అందజేయడం విశేషమని ఈ సందర్భంగా వారికి తన కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో జీవించాలని అయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ, మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శాసనసభ్యులను సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కలిగొట్ల మరియు ఆరేడు ఎంపీటీసీ రుద్రరాజు సూర్యనారాయణ రాజు, తెదేపా మండల అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, సీనియర్ నాయకులు పొత్తూరి వెంకటేశ్వరరాజు, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు నాగసుజాత, నరసాపురం పార్లమెంట్ ఐ.టిడిపి అధ్యక్షులు యశోద కృష్ణ, ఆరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు గొట్టం వెంకటేశ్వరరావు(బాబి), ఉండి గ్రామ పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు, కరిమెరక శ్రీను, మహాదేవపట్నం గ్రామ పార్టీ అధ్యక్షులు వనిమా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ తదేకంపౌడేషన్ తిరుమలాయపాలెం లో శ్రీ శ్రీ శ్రీ వరహాలక్ష్మీనరసింహాస్వామి విగ్రహాప్రతిష్ట మహోత్సవం



జగ్గంపేట: ప్రజాపాలన ప్రతినిధి : గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో శ్రీ వరాహాలక్ష్మినరసింహస్వామిబిఆలయాన్ని గ్రామస్తుల కోరికమేరకు మన జనసేనపార్టీ ఇంచార్జ్ శ్రీ పాఠంశెట్టి సూర్యచంద్ర చెప్పడం వలన తదేకంపౌడేషన్ ద్వారా స్వామివారి ఆలయ అభివృద్ధి చేసామని బుదిరెడ్డి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ తెలియజేసారు ఈ మహొత్తర ఆధ్యాత్మిక కార్యక్రమానికి దృఢసంకల్పంతో ముందుకు వచ్చి తదేకం ఫౌండేషన్ వారు ఆలయం పునర్నిర్మాణం సుమారు 20 లక్షల వ్యయంతో అత్యంత వేగవంతంగా పూర్తి చేసి నేడు విగ్రహ ప్రతిష్టకి తదేకం ఫౌండేషన్ ద్వారా స్థాపకులు గురూజీ నౌషీర్ గారు స్వయంగా విచ్చేసారు. మరియు శ్రీమతి మందలపు మాదవిగారు, శ్రీమతి యార్లగడ్డ సాయి సుధ గారు, జనసేనపార్టీ తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షులు శ్రీబికందుల దుర్గేష్ మరియు రాష్ట్ర పి ఎ సి సభ్యులు కాకినాడ రూరల్ ఇన్చార్ శ్రీ పంతం నానాజి ముఖ్య అతిధులుగా విచ్చేసారు అలాగే నియోజకవర్గ ప్రజలు, శ్రీ వరాహా లక్ష్మీ నరసింహాస్వామి వారి బక్తులు, జనసేన సైనికులు, నాయకులు, వీర మహిళలు ప్రతీఒక్కరూ కుటుంబంతో సహా వచ్చి తిరుమలాయపాలెం చేరుకుని స్వామి వారికృప పొందవలసిందిగా కోరుతున్నాము. అని తదేకం పౌండేషన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ బుదిరెడ్డి శ్రీనివాస్ ఆహ్వానము పలికారు,కార్యక్రమం వివరాలు తెలిపారు 06-02-2022 ఆదివారం ఉదయం 6 గంటల నుండి మధ్యహాన్నం వరకు హొమం మరియు ప్రతిష్టాపనకి సంభందించిన పూజాకార్యక్రమములు సాయింత్రం 3.30 గంటలకు ధ్వజస్థంభ ప్రతిష్ఠ జరిగింది. విగ్రప్రతిష్ట సోమవారం నాడు 07-02-2022 న ఉదయం 7:00 గంటలకి జరుగుతుంది. అప్పటి నుండి ప్రతి ఒక్కరూ ఈ పుణ్యక్షేత్రాన్ని శ్రీ వరాహా లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆలయమును సందర్శించి స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించవలసిందిగా జనసేన పార్టీ నాయకులు బుదిరెడ్డి శ్రీనివాస్ జిల్లాకార్యదర్శి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదేకంపౌడేషన్ జిల్లా కోఆర్డినేటర్స్ బీడీల రాజబాబు, పాలిశెట్టి సతీష్, కిర్లంపూడి మండలాధ్యక్షుడుడు ఉలిసి అయిరాజు, మొగిలి గంగాధర్, తిరుమలాయపాలెం యం.పి.టి.సి చెన్నం చక్రరావు, శివ, శ్రీనివాస్ ఆలయ కమిటి సభ్యులు గ్రామపెద్దలు మహిళలు, అనంతభక్తకోటి గ్రామ మరియు చుట్టు ప్రక్కలగ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ నగర అధ్యక్షులు నందెపు శ్రీనుని కలసిన మైనార్టీ నగర నాయకులు



రాజమండ్రి (సిటీ)ప్రజాపాలన ప్రతినిధి :రాజమండ్రి నగర వైఎస్ఆర్సిపి సిటీ ప్రెసిడెంట్ నందేపు శ్రీనుని మర్యాద పూర్వకంగా కలిసిన వైస్సార్సీపీ మైనార్టీ ముస్లిం నాయకులు స్టేట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎ1 నయీమ్ , పార్లమెంటరీ మైనార్టీ కన్వీనర్ ఎండి ఆరీఫ్, రాజమండ్రి మైనార్టీ సెల్ కన్వీనర్ సయ్యద్ రబ్బాని, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం.డి అరిఫుల్లా ఖాన్,7వ వార్డ్ ఇంచార్జ్ సయ్యద్ గౌస్, నగర ప్రధాన కార్యదర్శి ఎస్.కే ఖాన్, మాజీ స్టేట్ మైనారిటీ కార్యదర్శి ఎస్ కె అహ్మద్, సీనియర్ నాయకులు లాయర్ ఆరీఫ్ , సయ్యద్ఉమర్ ఎస్.కె రబ్బాని, తాజ్ మొహిద్దిన్, అదిల్ పాషా తదితరులు ఆయనను కలిసి ఆ వారిలో ఉన్నారు.

## ఉత్సాహంగా - ఉల్లాసంగా



రాజమహేంద్రవరం రూరల్ (కడియం మండలం) ప్రజా పాలన ప్రతినిధి :ఎటు చూసినా హరిత వర్ణ వైవిధ్య సోయగాల మధ్య కడియం నర్సరీ ల్లో జిల్లా కలెక్టర్ దంపతులు ఆహ్లాదంగా సేదతీరారు.ఆదివారం కడియం పల్ల వెంకన్న నర్సరీ ని హరి కిరణ్ దంపతులు సందర్శించారు. విశాలమైన నర్సరీ లో రోజంతా విహరించారు. ఫల,పుష్ప,అలంకార మొక్కల గురించి ఆడిగి తెలుసుకొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ హరికిరణ్ నర్సరీ లో పనిచేసే కూలీలతో మాట్లాడారు.ఆసియా ఖండంలోనే అతిపెద్ద వ్యవస్థ గా కడియం నర్సరీ రంగం అభివృద్ధి చెందడం వెనుక నర్సరీ రైతుల కృషిని కలెక్టర్ ప్రశంసించారు.వేలాదిమంది కూలీలకు నిత్యం ఉపాధి కల్పిస్తున్న నర్సరీ రంగం అభివృద్ధి కి ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తానని హరికిరణ్ తెలిపారు. నర్సరీ కి విచ్చేసిన కలెక్టర్ దంపతులకు నర్సరీ యాజమాన్యం పల్ల సత్యనారాయణ ,మూర్తి,సుబ్రహ్మణ్యం,గణపతి,వెంకటేష్,వినయ్ లతో పాటు స్థానిక నర్సరీ రైతులు కొత్తపల్లి మూర్తి,శివాజీ సోదరులు కూడా ఘన స్వాగతం పలికారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 08, ఫిబ్రవరి 2022

## ద్రవ్యలోటును దాటితేనే సంక్షేమం

నాలుగు దశాబ్దాలపాటు నష్టం చేసిన నయా ఉదారవాద విధానాలను వదిలేసి చాలా దేశాలు ముందుకు సాగేందుకు యత్నిస్తున్నాయి. మన దేశ ప్రజలు కూడా విద్య, వైద్య రంగాలలో ప్రభుత్వాల పాత్ర పెరగాలనీ, సంక్షేమ రాజ్య దిశగా ఆర్థిక వ్యవస్థ మళ్ళాలనీ, రైతులను మార్కెట్ విధానాల పేరిట కార్పొరేట్లకు బలి చేయడం తగదనీ, నిరుద్యోగులను వారి తలరాతకు వారిని వదిలేయరాదనీ కోరుకున్నారు. ఇదంతా జరగాలంటే ఆర్థిక వ్యవస్థలను ఆదుకునేందుకు ప్రభుత్వాలు ఉదారంగా ఖర్చు పెట్టాలి. ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ పెట్టరాదనే 'ద్రవ్యలోటు' సిద్ధాంతానికి చరమగీతం పాడాలి. ప్రపంచవ్యాప్తంగా 1980ల ముందరిలా ద్రవ్యలోటు పట్ల పట్టింపులేని, సంక్షేమ రాజ్యాల దిశగా ఆర్థిక రథం మళ్లాలి. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో 2022-23 ఆర్థిక సంవత్సరం తాలూకు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్ ఎలా ఉండాలనే దాని గురించి కొన్ని మౌలిక ఆకాంక్షలు దేశ ప్రజలలో అప్ప టికే ఉన్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి సంబంధించినంత వరకూ ప్రాధాన్యతాంశాల గురించిన పలు రకాల ఒత్తిడులు ఉన్నాయి. వీటిలో కీలకమైనవి: 1. సంవత్సర కాలం పైబడి సాగిన రైతు ఉద్యమం ముందుకు తెచ్చిన డిమాండ్లు. 2. కోవిడ్ రెండో వేవ్ కాలంలో కోల్పోయిన తన ప్రాధాన్యాన్ని తిరిగి ఎంతోకొంత పొంద వలసిన ఆగత్యం ప్రధాని మోదీకి ఉండటం. 3. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి 2014లో అధికారంలోకి వచ్చాక, నిజానికి ఉన్న ఉద్యోగాలే ఊడిపోయిన స్థితి. రికార్డు స్థాయి నిరు ద్యోగానికి ఎంతో కొంత ఆచరణాత్మక పరిష్కారం చూపించాల్సిన బాధ్యత. 4.కోవిడ్ ముందరి 2018 జనవరి-మార్చి కాలం నుంచే పతనమవుతూ, కోవిడ్ కాలంలో అగాథంలోకి పడిపోయిన స్థూల జాతీయోత్పత్తి గణాంకాన్ని తిరిగి నిలబెట్టగలగడం. 5. యూపీఏ ప్రభుత్వ పతనానికి ఒక ప్రధాన కారణమైన ద్రవ్యోల్బణం నేడు మరల తీవ్రస్థాయిలో పెరుగుతున్న స్థితి. దీనికి పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని మరింత తగ్గించడం వంటి పరిష్కారాల ఆవశ్యకత. 6. కోవిడ్ కాలంలో భారీ సంఖ్యలో ఉపాధిని కోల్పోయిన, అప్పుల పాలైన, పేదరికంలోకి జారిపోయిన కోట్లాదిమంది మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కలిగించే అవసరం. స్థూలంగా మింట్ సి ఓటర్ సర్వేలో బడ్జెట్ నుంచి ప్రజలు కోరుకుంటున్న అంశాలుగా ఈ నాలుగు ప్రస్ఫుటమైనాయి. (ఎ) విద్యా వైద్యానికి కేటాయింపును భారీగా పెంచడం. (బి) నిరుద్యోగ భృతి వంటి అంశంపై దృష్టి పెట్టడం. (సి) దేశంలో రైతాంగ వర్గానికి చెందనివారు కూడా కోరుకుంటున్న విధంగా రైతు అనుకూల విధానాలు. (డి) సంక్షేమ రాజ్యాన్ని భారీగా విస్తరించాలన్న ఆకాంక్షకు రూపాన్ని ఇవ్వటం.ముందుగా రైతు ఉద్యమ నేపథ్యంలో ముందుకు వచ్చిన రైతాంగ ఎజెండా బడ్జెట్‌లో ఎలా ప్రతిఫలించిందో చూద్దాం. సంవ త్సరం పాటు ఉద్యమం నడిపి ఇరకాటంలో పెట్టిన రైతాంగం పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణి చూపిందనే ఆరోపణ ఉంది. పంటల సేకరణను అన్ని పంటలకూ విస్తరించి, లబ్ధిదారుల సంఖ్యను పెంచా లనే రైతుల కోరికకు భిన్నంగా... పంటల సేకరణకు కేటాయించిన మొత్తాన్ని 2021-22 బడ్జెట్‌లోని 2.48 లక్షల కోట్ల నుంచి ప్రస్తుతం 2.37 లక్షల కోట్లకు తగ్గించారు. పంటల సేకరణ తాలూకు లబ్ధిదారుల సంఖ్యను గతేడాదిలోని 1.97 కోట్ల మంది నుంచి 1.63 కోట్ల మందికి కుదించారు... అదీ కథ! ఎరువులపై ఇచ్చే సబ్సిడీ 2021-22 బడ్జెట్ తాలూకు 1,40,122 కోట్ల రూపాయల నుంచి ఇప్పుడు 1,05,222 కోట్లకు అంటే 25 శాతం మేరకు తగ్గింది. మరో పక్క గ్రామీణ పేదలకు అత్యంత ప్రాధాన్యత ఉన్న ఉపాధి పథకానికి 73 వేల కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో ఇది 74 వేల కోట్లు (అదనపు కేటాయింపులతో ఈ మొత్తం లక్ష కోట్ల మేరకు చేరుకుంది.) ఉపాధి హామీ చట్ట ప్రకారం, గ్రామీణ ప్రాంతంలోని పేదలకు, వారు పని చేయాలని కోరుకుంటే, సంవత్సరానికి కనీసం వంద పని దినాలకు హామీ ఇవ్వాలి. కానీ చాలా ఏళ్లుగా ఈ పథకానికి కేటా యింపులు తగినంతగా లేవు. దీనివల్ల 2020 ఆర్థిక సంవత్సరంలో కల్పించిన పని దినాలు 34.76 మాత్రమే. 2021 ఆర్థిక సంవత్సరంలో అవి మరింతగా దిగజారి 27.16కు పరిమితమయ్యాయి. అంతకు ముందటి కాలంలో ఇవి సగటున 42గా ఉన్నాయి. ఉపాధి పనులకు ఏర్పడ్డ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, ఈ పథకం సంతృప్తికర అమలు కోసం 2.64 లక్షల కోట్ల రూపాయలు అవసరమని ఒక ప్రఖ్యాత సంస్థ లెక్కించింది.స్థూలంగా 2013-2019 మధ్యకాలంలో సాగుబడి ద్వారా రైతుల ఆదాయం తగ్గిపోయింది. ఒక రైతు కుటుంబానికి వారి ఆదాయంలో 48 శాతంగా ఉన్న సాగుబడి ఆదాయ వాటా ప్రస్తుతం 37 శాతానికి తగ్గింది. పేద ప్రజలకిచ్చే ఆహార సబ్సిడీపై కోత పడ్డది. 2,86,469 కోట్ల రూపాయల నుంచి ప్రస్తుత బడ్జెట్‌లో 2,06,831 కోట్లకు తగ్గింది. ప్రపంచ క్షుద్బాధ సూచీలో 2021 సంవత్సరానికి మొత్తం 116 దేశాలలో భారతదేశం ర్యాంకు 94 నుంచి 101కి దిగజారింది. కోవిడ్ కాలంలో మరింత తీవ్రమైన ఆకలి సమస్యను ఈ ఆహార సబ్సిడీల కోత మరింత పెంచుతుంది.దీన్ని మరింత జటిలం చేస్తూ ధరలు పెరుగుతున్నాయి. దీని వెనుక అంతర్జాతీయంగా కమోడి టీల ధరల పెరుగుదల, దేశీయంగా విపరీతమైన పన్నుల భారం వలన పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, ఎస్మా వంటి చట్టాల రద్దు వలన పట్టపగ్గాలు లేని వ్యాపారస్తులు, దళారుల చేతివాటం, అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వీర్యం కావడం వలన ధరలపై నియంత్రణ ఉంచ గల సమాంతర వ్యవస్థ దెబ్బతినడం వంటివి అన్నీ ఉన్నాయి. ఈ కారణాలలో మొదటిదాన్ని వదిలేస్తే, మిగతావన్నీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్వాకాలే. ఐదు రాష్ట్రాల ఎన్నికలు అడ్డు రావడం వలన గత రెండు నెలలుగా నిలిచిపోయిన పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ఎన్నికల తరువాత పైకి ఎగసేందుకు సిద్ధంగానే ఉంది. ఈ నిర్వాకం చాలద న్నట్లు, ఈ మధ్య కాలంలో జీఎస్టీ శ్లాబులలో మార్పు చేస్తామంటూ ప్రస్తుతం 0 శాతం జీఎస్టీ ఉన్న కొన్ని సరుకులపై పన్నును విధించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోంది.ఈ సమస్యలన్నీ ఇలా ఉండగా, నిరుద్యోగం దేశ ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారింది. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగా లిస్తామనే హామీని తుంగలో తొక్కి... రానున్న కాలంలో 60 లక్షల ఉద్యోగాలంటూ కొత్త పల్లవిని అందుకుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చుతున్న బీజేపీ ప్రభుత్వం, నగర ప్రాంతాలకు కూడా ఉపాధి హామీ పథకం కావాలనే డిమాండ్‌కు సహజంగానే అనుకూలంగా స్పందించలేదు.ఈ మొత్తం క్రమంలో దేశ స్థూల జాతీయోత్పత్తి దిగజారింది. అనేకమంది అంతర్జాతీయ ఆర్థిక వేత్తల అభిప్రాయం ప్రకారం, భారతదేశపు జీడీపీ గణాంకాలను నమ్మే పరిస్థితి లేదు. కాబట్టి గతంలో మోదీ ఘనంగా ప్రకటించిన జీడీపీని 5 లక్షల కోట్ల డాలర్లకు తీసుకెళ్ళడం అనేది వట్టి నీటిమూటే కాగలదు. పెద్ద నోట్ల రద్దు, అవకతవక జీఎస్టీ వంటి నిర్ణయాలకు తోడుగా కోవిడ్ వల్ల దిగజారిన పరిస్థితులను పునరుజ్జీవింప జేసేందుకు ఆర్థిక ఉద్దీపన ఇవ్వడాన్ని నిర్లక్ష్యం చేయడం వంటి చర్యలన్నీ దేశ ఆర్థిక వ్యవస్థను కోలుకోలేని దెబ్బ కొట్టాయి.

# ఉద్దండులున్నా... తిండిగింజల్లేవు!



శ్రీలంక ప్రజలు ఇప్పుడు ఆకలితో అలమటిస్తున్నారు. ధరలు పెరగటం అటుంచి, కొనేందుకు కూడా నిత్యావసర వస్తువులు కనిపించడం లేదు. చివరకు ఆహార అత్యయిక పరిస్థితి విధించాల్సి వచ్చింది. ఇప్పుడు శ్రీలంకకు కావలసింది హిట్లర్ కాదు... మండేలా! శ్రీలంకలోని ప్రజాస్వామిక వ్యవస్థలు స్వేచ్ఛగా, దృఢంగా, స్వతంత్రంగా పనిచేసేందుకు వీలైన అనుకూలతలు ఏర్పడాలి. ప్రస్తుతం ఉపయుక్తమైన ఆలోచన ఏమిటంటే ఎస్.ఎల్.పి.పి. లేదా ఆ పార్టీ నాయకుడు రాజపక్సే తన పాలనా యంత్రాంగపు విధానపరమైన భారీ తప్పిదాలను, రాజకీయ వైఫల్యాలను అధ్యయనం చేయడానికి తక్షణం ఉద్యుక్తులవడం! ఎన్నికలకు ముందు శ్రీలంక తన ప్రజలకు గొప్ప శ్రేయస్సును, వైభవాన్ని దృగ్గోచరం చేసింది. ఆ వాగ్దానానికి 60 లక్షల 90 వేల మంది ప్రజలు ఓటు వేశారు. అయితే ప్రభుత్వం ఏర్పరిచి న రెండేళ్లలోనే ప్రతి ఒక్కరికీ వాస్తవం ఏమిటో అనుభవంలోకి వచ్చింది. ఆర్థికంగా బరువు. ఆహారం కరువు. వంట గ్యాసు మొదలు పాలపొడి వరకు, విదేశీ మారకద్రవ్యం నుంచి ముడి చమురు వరకు అన్నింటికీ కొరతే! ఇప్పుడిక విద్యుత్ కోతలు కూడా మొదలయ్యాయి.ఆలస్యమైన స్థానిక, ప్రాదేశిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ధైర్యం కూడగట్టు కోలేకపోతోంది. ఎన్నికల్లో ఇచ్చేందుకు వాగ్దానాలు ఉన్నట్లే, ఎన్నికలు నిర్వహించలేకపోవడానికి ఇప్పుడు చూపించేందుకు కారణాలూ ఉండొచ్చు. అయితే కోవిడ్‌ను కారణంగా చూపడానికి శ్రీలంక ప్రభు త్వానికి ముఖం చెల్లుబాటు అయ్యే పరిస్థితి లేదు. తొలి వేవ్ కోవిడ్ తీవ్రంగా ప్రబలుతున్న సమయంలోనే దీర్ఘకాల లాక్‌డౌన్ అనంతరం 2020 ఆగస్టులో శ్రీలంక పార్లమెంటు ఎన్నికలు జరిగాయి. వైరస్‌లతో సహజీవనం అలవాటైంది. ఆహార కొరత, అర్ధాకలి కూడా శ్రీలంకలో ఇప్పుడు సర్వసాధారణమైన విషయాలు. వాస్తవానికి శ్రీలంక పరిస్థితి ప్రపంచదేశాల ఊహకే అందనంత దయనీయంగా ఉంది. విదేశీ మారక ద్రవ్య నిల్వల్ని పొదుపుగా వాడు కోవడం కోసం పప్పులు, ఉప్పుల దిగుమతుల్ని కూడా ప్రభుత్వం నియంత్రించుకోవడంతో శ్రీలంక ప్రజలు ఆకలితో అలమటించవలసి వస్తోంది. చివరికి ఆహార అత్యయిక స్థితి విధించాల్సి వచ్చింది. ఈ తాజా దుఃస్థితికి మూడేళ్ల క్రితం నాటి ఉగ్రదాడులు నాంది పలికాయనీ, దాడుల కారణంగా శ్రీలంక పర్యాటకరంగం తన ప్రాభవాన్ని కోల్పోయి దేశ ఆర్థిక స్థితి క్షీణించిందనీ, ఆ తర్వాత కరోనా వచ్చి దేశాన్ని క్రుంగదీసిందనీ ఎన్ని కారణాలు చెప్పుకున్నా... పాలకుల రాజకీయ ప్రయోజనాలు దివాళా వైపు నడిపించాయన్నది వాస్తవం. ఇప్పుడిక ఉపయుక్తమైన ఆలోచన ఏమిటంటే ఎస్.ఎల్.పి.పి. లేదా ఆ పార్టీ నాయకుడు రాజపక్సే తన పాలనా యంత్రాంగపు విధానపరమైన భారీ తప్పిదాలను, రాజకీయ వైఫల్యాలను అధ్య యనం చేయడానికి తక్షణం ఉద్యుక్తులవడం! అందువల్ల ప్రభుత్వం తన తప్పుల నుంచి తను నేర్చుకుంటుంది. అధికసంఖ్యాక జాతుల మత జాతీయవాదులను కలుపుకొని పని చేయడానికి పరిమితులు ఉండనే ఉంటాయి. 'అపకీర్తిపరుల అంతిమ ఆశ్రయం దేశభక్తి' అని సుప్రసిద్ధ ఆంగ్ల రచయిత శామ్యూల్ జాన్సన్ 1745లో అన్న మాటకు ఇక్కడ చక్కగా అన్వయం కుదురుతుంది.శామ్యూల్‌కు కానీ, ఇతర రాజకీయ సిద్ధాంతకర్తలకు కానీ నాడైనా, నేడైనా ఉన్న గమనింపు ఒకటే. పాలనలోని స్వప్రయోజన ప్రయత్నాలను కప్పిపుచ్చుకోడానికి, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల దృష్టి నుంచి మళ్లించడానికి నాయకులు తమ మత, జాతీయ వాదాన్ని రాజకీయ గుర్తింపుగా సంధిస్తారని! దురదృష్టవశాత్తూ శ్రీలంక కూడా ఇదే విధమైన స్వార్థ రాజకీయ వ్యూహాలకు గురవుతూ వస్తోంది. అంతర్యుద్ధానంతర కాలంలో 2010 నుంచి 2014 వరకు, 2019 నుంచి నేటి వరకు రాజకీయ అధికారం కోసం నాయకులు శ్రీలంక సమాజంలో విభజనల్ని అధికం చేశారు. శ్రీలంకలోని పాలనాపరమైన విధానాలు ఎప్పుడు చర్చకు వచ్చినా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల 'విభజించు-పాలించు' విధానమే వాటికి పూర్వరంగంగా వక్తల అభిప్రాయాలు వెల్లడవుతాయి. ప్రపంచంలోని అన్ని వలస ప్రాంతాలను పాలించినట్లే బ్రిటిష్ ఆనాటి సిలోన్‌ను కూడా తన విభజన రాజకీయాలతో అదుపులో ఉంచు కుంది. శ్రీలంకలోని విభజన రాజకీయాలను అర్థం చేసుకోవడానికి మరీ అంతగా చరిత్రలోకి వెళ్లిపోనవసరం లేదు. 2015 నాటి ఎన్నికలు చెప్పింది, భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలు చెప్పబోయేదీ ఒకటే.

జాతుల మత జాతీయవాదం ఎంత దృఢంగా ఉన్నప్పటికీ... అసమర్థ పాలనను, ఆర్థిక అస్తవ్యస్థతను భరించడానికి ప్రజలకు ఒక పరిమితి ఉంటుందని! దీనిని అర్థం చేసుకోడానికి మూడు పాఠాలు అవసరం. ఒకటో పాఠం. దృఢమైన జాతుల%--%మతజాతీయవాదం అన్నది లక్ష్యాన్ని సాధించే విధానాలకు, వివేకవంతమైన పాలనకు ప్రత్యా మ్నాయం కాబోదు. శ్రీలంకను నడుపుతున్నది సైన్యం కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం. నిజానికి ఒకప్పుడు శ్రీలంక సైన్యం ప్రపంచం లోనే అత్యుత్తమమైనదిగా మన్ననలు పొందేది. ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక దళంలో ప్రధాన పాత్రను పోషించేది. యుద్ధ విద్యల్లో ఆరితేరిన ప్రపంచ దేశాల సైన్యంలో ప్రముఖమైనది. దేశంలో మానవ హక్కులను హరించి వేస్తోందన్న సందేహాలు మొదలయ్యే వరకు సైన్యంపై శ్రీలంకలో విశ్వాసం ఉండేది. ఏమైనా సైన్యం వంటి వ్యవస్థ వెనుక ఒక ప్రయోజనం, ప్రాధాన్యం ఉంటాయి. వాటిని పాలకులు తగ్గించడం అంటే వ్యవస్థను, తద్వారా దేశాన్ని బలహీనపరచడమే. సైన్యాన్ని అడ్డుపెట్టుకుని పాలించాలని చూసే ప్రయత్నాలను ప్రజలు తప్పక తిప్పికొడతారు. పాలకులు పాలనకు! సైనికులు రక్షణకు! అంతే. సైనిక రక్షణ.. ప్రజా ప్రయోజనాలకే తప్ప, ప్రజా వ్యతిరేక పాలనా విధానాలకు కాదని పాలకులు గ్రహించాలి. రైతులు రసాయన ఎరువులతో సేద్యం చేయకుండా చూడాలని శ్రీలంక ప్రభుత్వం నుంచి సైన్యానికి కొంతకాలం క్రితమే ఆదేశాలు అందాయి. విదేశీ మారక ద్రవ్యాన్ని ఎన్ని విధాలుగా వీలైతే అన్ని విధాలుగా ఆదా చేయాలన్న తొందరపాటుతో గత ఏడాది మార్చిలో రాజపక్సే ప్రభుత్వం రసాయనాలు, పురుగుమందుల వినియోగంపై నిషేధం విధించి దేశాన్ని సైన్యం అదుపుతో 'హరితసాగు' పేరిట సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లించే ప్రయత్నం చేసింది. సేంద్రియ వ్యవసాయానికి భూములు సిద్ధంగా లేకపోవడంతో దిగుబడులు తగ్గి ఆహార కొరత ఏర్పడింది. అయినా పదాతి దళాలతో, భారీ ఫిరంగులతో బలవంతంగా సేంద్రియ వ్యవసాయం చేయించడం ఏంటి? శ్రీలంక అనే పురాతన ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇప్పుడు పూర్వ అధ్య క్షుడు ప్రేమదాస అనుసరించిన 'సంప్రదింపులు%--%రాజీ%--%ఏకాభి ప్రాయం' అనే విధానం ఎంతైనా అవసరం. నైపుణ్య సామర్థ్యాలు ఉన్న పాలకపక్షం, పాలక కుటుంబం, శక్తిమంతమైన సైనికాధికారులు, రక్షణ దళపతులు నడుపుతున్న దేశంలో ఆర్థికంగానైనా, ఆహారానికైనా ఇంతటి కొరత ఎందుకు ఉండాలి?! ఇప్పుడు కావల సింది హిట్లర్ కాదు. మండేలా! ప్రజాస్వామిక వ్యవస్థలు స్వేచ్ఛగా, దృఢంగా పనిచేసేందుకు వీలైన అనుకూలతలు ఉండాలి. రెండవ పాఠం. ప్రతి సమస్యకూ సైన్యమే సమాధానం కాదు. పాలనాపరమైన నిర్ణయాలనేవి విధానాలను అనుసరించి జరగాలి తప్ప, రాజకీయ ఉద్దేశాలతో కాదు. శ్రీలంక ప్రస్తుత ఆర్థిక సంక్షో భానికి పాలనా యంత్రాంగం తీసుకున్న రెండు కీలక రాజకీయ నిర్ణ యాలే కారణం. అంతే తప్ప కోవిడ్%--%19 వైరస్ కానీ, వైరస్ ఉత్పరి వర్తనాలు కానీ కాదు. మునుపటి ప్రభుత్వం విధించిన పన్నులను రద్దు చేస్తూ 2019 డిసెంబరులో ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తీవ్ర ప్రతికూల ప్రభావాలను చూపించింది. సాటి దేశాలతో పోలిస్తే అతి తక్కువ పన్ను రాబడులు ఉన్న దేశం శ్రీలంక. ఆ కాస్త కూడా ప్రభుత్వం రద్దు చేయడమో, తగ్గించడమో చేసింది. ఇప్పుడు బంగ్లాదేశ్‌ను చెయ్యి చాస్తోంది. ఇక రెండో ప్రతికూల నిర్ణయం, గత ఏడాది రాత్రికిరాత్రి రసాయన ఎరువుల వాడకంపై నిషేధం విధించడం. ఈ నిర్ణయాల కారణంగా ప్రజలు సైతం అప్పుల్లో కూరుకుపోయారు. తినడానికి అప్పు చేయడం... అప్పు తీర్చడానికి పస్తులు ఉండటం! వంట గ్యాసు, పాలపొడి, మందుల వంటి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగేమాట అటుంచి, కొనేందుకు కూడా కనిపించడం లేదు. వంట దిగుబడులు పూర్తిగా పడిపోయాయి. గ్రామీణ రైతులదీ, పట్టణ వినియోగదారులదీ ఒకే పరిస్థితి. ఆర్థిక వేత్తలు, విధాన నిపుణుల సలహాలను రాజకీయ నాయకులు పెడ చెవిన పెట్టడం వల్లనే శ్రీలంకలో నేడు ఇంత అలజడి, పేదరికం. ప్రభుత్వం నమ్మబలికింది ఒకటి. ప్రజలకు దక్కుతున్నది మరొకటి! మూడో పాఠం. రోమ్ నిర్మాణం ఒక రోజులో జరగలేదు. శ్రీలంకకు షాక్‌లు మాత్రమే ఉండి, థెరపీలు లేని షాక్ థెరపీ అవసరం లేదు.

# నిత్యాధునికుడు

'మనమంతా గొగోల్ ఒవర్ కోట్ నుండి రాలిపడ్డ వాళ్లమే' అని డాస్టాయెవ్‌స్కీ అన్నాడంటారు. జారిస్టు ప్రభుత్వ సర్వీసు నుంచి మొదలు పెట్టిన గొగోల్, సామాన్యుల జీవితాల్లోని అసంబద్ధతను ఎత్తి చూపాడు. ఉన్నత వర్గం నుంచి వచ్చిన టాల్‌స్టాయ్, మనిషికి ఉండాల్సిన నైతిక విలువలమీదా, క్రైస్తవ మూల సూత్రాలమీదా దృష్టి పెట్టాడు. మరణదండనను తప్పించుకొని బయటపడ్డ డాస్టాయెవ్‌స్కీ, మానవక్షోభ విధించే శిక్షను అనుభవిస్తూ, చీకటి కోణాల అంచులలో సంచరించాడు.ఆడంబరాలనీ, నేలవిడిచి సాము చెయ్యడాన్నీ, మేధో ప్రదర్శననీ అసహ్యించుకున్న ఛెఖోవ్, సిసలైన రైతుబిడ్డ కాకపోయినా గ్రామీణ జీవితాన్ని అతి దగ్గరగా చూసిన వాడు. అందుకే తన కథల్లో కర్షకుల్ని కష్టజీవుల సమూ హంగా కాకుండా చీమూ నెత్తురూ ఉన్న, నిర్దిష్టమైన వేర్వేరు స్వభావాలు కలిగిన మనుష్యులుగా చిత్రించాడం టారు. ఒక స్నేహితుడికి రాసిన ఉత్తరంలో – "నువ్వు ఎవరి పక్షం అని కొందరు మిత్రులు అడుగుతున్నారు. అబద్ధాల్ని ఎండగట్టడం, నిజాల్ని వెలికితీయడం కన్నా పెద్ద సామాజిక ప్రయోజనం ఏదైనా ఉంటుందా?" అంటాడు. సామాన్యుల జీవితాల్లోని అతి సామాన్య సంఘటనలను తీసుకొని అన్ని రకాల పాఠకులూ కథాంశంతో మమేకం చెందగలిగేట్టు రాసిన వాడు ఛెఖోవ్. మనిషి, సమాజం ఎలా ఉండాలి? ఎలా ఉంటే బాగుంటుంది?- అనే ప్రశ్నల జోలికి పోకుండా ఇప్పుడెలా ఉన్నాం? ఎందుకలా ఉన్నాం? అనే ప్రశ్నలకు ఛెఖోవ్ తన రచనల్లో ఎక్కువ ప్రాధాన్యతను కల్పించాడనిపిస్తుంది. సాధారణ సంఘటనల వెనుక లోతైన జీవిత సత్యాలు ఉండవచ్చని కూడా అనిపిస్తుంది అతని కథలు చదివితే. ఆ విధంగా అతను ఆధునికుడు. కథా రచనకు ఒక విశిష్టమైన ఒరవడిని సృష్టించి, ప్రపంచ సాహిత్యంలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్న నిత్యాధునికుడు.చాసోని చదివినప్పుడల్లా మనకు ఛెఖోవ్ కథలు గుర్తు కొస్తాయి. 'ఎందుకుపారేస్తాను నాన్నా?' అనే చాసో కథనే చూడండి. సిద్ధాంతాలు, పరిష్కారాలు, ప్రచారం – వీటికన్న జీవితం మీద ఎక్కువ దృష్టి పెట్టారు ఛెఖోవ్, చాసోలు అనిపిస్తుంది. ఆ మాటకొస్తే కొ.కు. తొలిరోజుల కథలు కూడా ఈ కోవకే చెందుతాయి.'ఛెఖోవ్ రచనల్లోని విషాదాన్ని సంపూర్ణంగా అవగతం చేసుకోవడం, అతను పండించే హాస్యాన్ని ఆస్వాదించిన ప్పుడే సాధ్యపడుతుంది' అంటాడు నొబొకోవ్. విషాదభరిత మైన హాస్యంనుండి జీవితపు సంక్లిష్టతలూ, అసంబద్ధతలూ, అన్యాయాలూ ఆవిష్కరింపబడతాయి. ఈ సంగతి గొగోల్‌కి తెలుసుబీ చార్లీ చాప్లిన్‌కి తెలుసు. హాస్యాన్నీ, విషాదాన్నీ ఏకకాలంలో అందించగల విశిష్టతను సంతరించుకున్నవాడు మన రావిశాస్త్రి. రెండు రసాల్ని మిళితంచేసి ఆవిష్కరించే ఈ ఉత్పత్తికి 'రసన' అని నామకరణం కూడా చేశాడు శ్రీశ్రీ – 'ఆరు సారా కథలు' కోసం రాసిన ముందుమాటలో. రావిశాస్త్రి మీద ఛెఖోవ్ బలమైన ముద్ర వేసేడనడానికి చాలా తార్కాణాలున్నాయి. సారో కథల ముందుమాటలో 'ఇన్ ద గలీ' అనే ఛెఖోవ్ కథలోని బండివాడి మాటల్ని ఆయన గుర్తుచేసుకోవడం, తీవ్రమైన నిద్రలేమికి గురైన పదమూడేళ్ల పనమ్మాయి వార్కా, యజమాని బిడ్డను చంపిన కథ 'స్లీపీ'ని మిత్రులకు వివరిస్తూ, దుఃఖం పట్టలేక భోరున ఏడవడం – ఇవేవీకూడా కాకతాళీయం కాజాలవు.ముఖ్యంగా మనుష్యుల విషయంలో – ఏదీ కూడా పైకి కనిపిచేంత సరళంగా ఉండబోదనీ, జీవితం సిద్ధాంతాలను అనుసరిం చదనీ, సిద్ధాంతాలే జీవి తాన్ని అంచనావేసే ప్రయత్నాలు చేసనా తరచూ విఫలం అవుతూంటాయనీ, వాస్తవికత నలుపు-తెలుపులలో ఇమడదనీ- ఆధునిక అనుభవాలు చెబుతున్నాయి. ఈ సంగతిని ఛెఖోవ్ ముందు గానే పసిగట్టినట్లుంది. ఛెఖోవ్‌నూ, ఆధునిక తెలుగు సాహిత్యంపై ఆయన ప్రభావాన్నీ గుర్తుచేసుకుటున్న సందర్భంలో- ఉద్యమాల ఊపిరినీ, అస్తిత్వవాదాల స్పష్టతనూ అందిపుచ్చుకున్న నేటి తరపు రచయితలు సమాజపు సంక్లిష్టతమీదా, మానవ సంఘర్షణమీదా, తద్వారా పేరుకుపోయే జీవితానుభవపు పొరలమీదా మరింతగా దృష్టి సారించాలేమో అనిపిస్తున్నది.అంతేకాదు, ఇన్నాళ్లూ కేంద్రంగా ఉంటూవచ్చిన దృక్కోణం పరిధిగానూ, అంచుల వెంట ఉండిపోయిన బతుకులు కేంద్ర బిందువుగానూ మారుతోన్న నేటి సంధికాలంలో అభ్యుదయ కాముకులం అనుకొనేవారు కొత్త శక్తులను ఆహ్వానించాలి. ఇందుకుగాను రచయితలూ, కళాకారులూ బహుశా వాస్తవి కతను ప్రతిబింబిస్తూనే వంతెనలను నిర్మించాలి.

## జిల్లాకేంద్రం కోరుతూ న్యాయవాదుల నిరసన దీక్ష




నరసాపురం, ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న దీక్షా శిబిరంలో ఏడవరోజు సోమవారం నరసాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చల్లా దానయ్య నాయుడు, పోలిశెట్టి రఘు రామారావు, యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, గునిశెట్టి శ్రీనివాస్, టి. సంతోష కుమారి, కొప్పినీడి చిట్టి పద్మజ, చాముండేశ్వరి, నక్కా ఆనందబాబు, ఎన్. శ్రీనివాసరావు, నెక్కంటి క్రాంతికుమార్, బళ్ళ శ్రీహరి, కురెళ్ళ సోమశేఖర్ తదితరులు %జూ% రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన నరసాపురంను అప్పట్లో డచ్, బ్రిటిష్ పాలకులు కేంద్రంగా చేసుకుని వర్తక, వాణిజ్యాలు నిర్వహించేవారని అటువంటి చారిత్రక నేపథ్యం ఉన్న నరసాపురంను కాకుండా వేరే ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించడం సరికాదని ఈప్రాంతానికి జిల్లా కేంద్రం వస్తే అభివృద్ధితోపాటు ఉద్యోగాలు వస్తాయని అన్నారు. నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించేవరకు తాము వివిధ పద్ధతుల్లో తమ నిరసన తెలియజేస్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ఈప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి నరసాపురంను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఈసందర్భంగా వారు డిమాండ్ చేశారు. శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్, అఖిలపక్ష జేఏసీ నేతలు పొత్తూరి రామరాజు, డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు, డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్, బొమ్మిడి నాయకర్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, కోటిపల్లి సురేష్, పోలిశెట్టి సాంబ, పోలిశెట్టి సూరిబాబు, ఆరేటి మృత్యుంజయరావు, సందక సురేష్, కానూరి బుజ్జి, తాడివాడ రమేష్, పలువురు న్యాయవాదులు దీక్షలో పాల్గొన్న వారికి తమ సంఘీభావం తెలిపారు.

## శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనా ఋషి స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు



నత్తైనపలి ప్రజాపాలన : శాసనసభ్యులు అంబటి రాంబాబు గారు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. వారితో పాటు వైకాపా రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజ నారాయణ, మున్సిపల నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్ ,ఆలయ కమిటీ సభ్యులు గంజి రామలింగం,గాత్రం కొటేస్వరరావు, కుప్పడపు కిషోర్, దామెర్ల జగన్మోహన్ రావు, జింకా శ్రీనివాసరావు, జింకా రామారావు, అనుముల సుబ్బారావు, అనుముల పాపారావు, పూల కొట్టు పిచ్చయ్య,బరంకుల సైదులు,వై యస్ ఆర్ సీపీ నాయకులు కళ్ళం విజయ భాస్కరరెడ్డి, తాళ్లూరి మోహన్ బాబు,తుమ్మల వెంకటేస్వరరావు, వల్లెం నరసింహరావు,గంగారపు నవీన్,షేక్ మహమ్మద్ ఘని,జవంగుల సాయి మహేష్ ,నాగూర్ బాషా,ఖాసీం సైదు, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు

## లైఫ్ స్పాన్ నూతన డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభం



రాజమండ్రి (సిటీ)ప్రజాపాలన ప్రతినిధి : రాజమండ్రి స్థానిక మోరంపూడిలో నరేష్ లైఫ్ స్పాన్ డయాగ్నొస్టిక్ సెంటర్ నూతనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు వైఎస్ఆర్సిపి యువ నాయకులు జక్కంపూడి గణేష్ ,యువ నాయకులు వాసిరెడ్డి లక్ష్మీనారాయణ (బాబి)వైస్సార్సీపీ 10 వ వార్డ్ ప్రెసిడెంట్ ఆరే చిన్ని విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ముందుగా పాస్టర్ ప్రార్థన చేసి జగ్గంపూడి గణేష్ వాసిరెడ్డి బాబి వీరి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించారు అనంతరం గణేష్ , బాబి మాట్లాడుతూ ఆల్ ది బెస్ట్ చెప్పారు. చిన్ని మాట్లాడుతూ తమ్ముడు నరేష్ కరోనా టైం లో చాలామందికి ఫ్రీ సర్వీస్ చేశాడు. మంచి సేవా భావం కలిగిన వ్యక్తి అని, తమ్ముడికి ఆ భగవంతుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిరథ మహారథులు ప్రముఖులు ప్రోపయిటర్ నరేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్ లో ఏసీబీ దాడులు పట్టుబడ్డ ఎస్ఐ అజయ్ బాబు



నరసరావుపేట ప్రజా పాలన : గుంటూరు జిల్లా ఫిరంగిపురం పోలీస్ స్టేషన్లో ఏసీబీ దాడులు. నరసరావుపేట ంరాంల్ వరిధి లోని ఫిరంగిపురం పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏసీబీ దాడులు నిర్వహించారు ఈ దాడులలో ఎస్ ఐ అజయ్ బాబు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. పోలీస్ స్టేషన్లో ఏసీబీ అధికారులు దాడులు 40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ఐ అజయ్ బాబు. ఎస్ఐ తో పాటు హెడ్ కానిస్టేబుల్ కోటి, డ్రైవర్ షెఫి లను విచారిస్తున్న ఏసీబీ డీఎస్పీ ప్రతాప్ కుమార్, సిఐలు సిబ్బంది. వారి వద్దవున్న డబ్బులను స్వాధీనం చేసుకున్నారు.

# బడ్జెట్ పై పళ్ళు ఇకలించిన ఆంధ్ర ఎంపి లు రాజీనామా చేయాలి



రాజమహేంద్రవరం (సిటీ) ప్రజాపాలన ప్రతినిధి :పార్లమెంట్ క్యాంటిన్ లో ఆంధ్ర లోక్ సభ సభ్యులకు ఉప్పు కారం తో కూడిన ప్రత్యేకమైన వంటకాలు సరఫరా చేయాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పిసి)ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో ఆర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆంధ్రుల తరుపున కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్ర పార్లమెంట్ సభ్యులు చేవ సచ్చి బ్రతుకుతున్నారని, పార్లమెంట్ సభ్యులు సాక్షిగా మొన్న బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు ద్రోహం జరుగుతున్నా నోరు మెదపకుండా వళ్ళు ఇకలించుకుంటు కూర్చున్నారని,బడ్జెట్ లో ఆంధ్ర కు ఏ ఒక్క కేటాయింపు కేటాయించకుండా మోది సర్కార్ ఆంధ్రప్రదేశ్ పై మరో సారి విషం చిమ్మిందని, మోది ప్రభుత్వం బహుళజాతి సంస్థలకు ఆంధ్రప్రదేశ్ ను దోచి పెట్టడానికి రాష్ట్రాన్ని ఒక గని వలే వాడుకుంటుందని, ఆంధ్ర లో నేతలు లేకపోయారని, రాజకీయ దళారులు మాత్రమే ఉనికిని చాటుకుంటున్నారని,ఢిల్లీ లో మన ఆంధ్ర ఎంపి లు పిజా బర్గర్ లకు అలవాటు పడి ఆంధ్ర పౌరుషాన్ని చంపి నర్తనశాల ల వలే జీవిస్తున్నారని, నా ఆంధ్ర భవిష్యత్ ఏమిటి, నా బిడ్డ భవిష్యత్ ఏమిటి, నా ఆంధ్రప్రదేశ్ ఖ్యాతి ఏమిటి, గతిస్తున్న నా ఆంధ్రుడి చరిత్ర ఏమిటి అని ఆలోచించే వాడు, చట్టసభల్లో ప్రశ్నించే వాడు ఆంధ్రుడిగా లేకపోవడం ఆంధ్రుల దురదృష్టం గా భావించాలని ఆయన తీవ్ర ఆవేదన చెందారు. ఆంధ్ర ఎంపిలకు ఏమాత్రం సిగ్గు, ఆత్మాభిమానం వుంటే ఆంధ్రప్రదేశ్ కోసం, ఆంధ్రుల కోసం ఏ ప్రగతి సాధించలేక పోతున్నందుకు ఆత్మాభిమానం వుంటే తీసుకుంటున్న జీతాలు వదులుకోవాలని, పదవులకు రాజీనామాలు చేయాలని, ఆంధ్ర ఎంపిలు ప్రాతినిత్యం వహిస్తున్న సొంత నియోజకవర్గాలలో ప్రజలు బూతులు తిడుతున్నారని, ఆత్మాభిమానం గల ఇద్దరు ఆంధ్ర ఎంపిలు మాత్రం నిజాయితీగా వారి తప్పును, వారి పార్టీ లోపాలను అంగీకరిస్తున్నారని, సన్నిహితులు వద్ద పచ్చాత్తాపపడుతున్నారని, నియోజక వర్గాల్లో ఎంపి నిధులను కమీషన్ల కోసం కాకుండా మౌలిక సదుపాయాల కోసం మాత్రమే వినియోగించే ఎంపిలు నేడు కరువయ్యారని, మన ఆంధ్ర ఎంపిలు ఢిల్లీలో కేంద్ర మంత్రులకు నామ మాత్రంగా వినతి పత్రాలు సమర్పించి వారితో ఫోటోలు దిగి సొంత నియోజకవర్గాలకు వచ్చినప్పుడు స్థానిక మీడియా వారికి అక్కడ దిగిన ఫోటోలను చూపించి మన నియోజకవర్గంకు త్వరలో వందల కోట్లు గ్రాంటు వస్తుందని పదునైన అబద్దాలతో నియోజకవర్గ ప్రజలను నమ్మించటం పరిపాటిగా మారిందని, మన ఎంపీల నాటకాలను ఆయన ఎత్తి పొడిచారు. మొన్న బడ్జెట్ లో మోది సర్కార్ ఆంధ్రప్రదేశ్ పై మరో సారి కాలకూట విషం చిమ్మిందని, కేంద్ర ప్రభుత్వ మోసాన్ని మన ఆంధ్ర ఎంపిలు ఎండగట్టక పోవటం వెనుక అనేక సొంత స్వప్రయోజనాలు, బలహీనతలు దాగి వున్నాయని,మన ఎంపీల కన్నా కొంతమంది పంచాయతీ స్థాయి సభ్యులు కొంతమేరకు స్థానిక ప్రజల హృదయాలు గెలుచుకుంటున్నారని,ఆంధ్రప్రదేశ్ లో గల బిజెపి పార్టీ కి ఆంధ్ర కు జరుగుతున్న అన్యాయం కనపడకపోవడం శోచనీయం అని,ఏపి ముఖ్యమంత్రి జగన్ అసమర్థత మోది సర్కార్ కు వరంగా మారిందని, ఆంధ్ర బిజెపి రాష్ట్ర శాఖ కు మోది భజన తప్ప రాష్ట్ర భవిష్యత్ అక్కరకు లేకుండా పోయిందని,రాష్ట్ర వనరులను, అపార ఖనిజ వనరులను, విలువైన గ్యాస్, క్రూడాయిల్ నిక్షేపాలను దోచుకుని ఆంధ్రప్రదేశ్ ను ఎడారి గా మార్చటమే మోది సర్కార్ ప్రధాన లక్ష్యం అని, ప్రత్యేక హోదా, విభజన హామీలు, పోలవరం ప్రాజెక్ట్, కడప ఉక్కు, రామాయపట్నం మేజర్ పోర్ట్, కాకినాడ పెట్రోల్ కెమికల్ కాంప్లెక్స్,రాజమండ్రి లో సాంస్కృతిక అకాడమి, విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్ మరెన్నో కేంద్ర ప్రభుత్వ హామీలను అమలు చేయకపోగా వాటి కోసం ప్రశ్నించే ఎంపిలు, ఎమ్మెల్యేలు ఆంధ్రప్రదేశ్ లో లేకపోయారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగ రద్దు కోసం ఈ మధ్య మత్తు మాటలతో గాలి మాటలుతో ప్రసంగాలు గుప్పించిన కేసీఆర్ ముందుగా దళిత ముఖ్యమంత్రి కోసం సమాధానం చెప్పాలని, అమరుల త్యాగాలను, వారి చరిత్ర ను తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో కనపడకుండా చేస్తున్న కుట్ర పై సమాధానం చెప్పాలని, సెక్యులర్ కూటమి ఏమైందో సమాధానం చెప్పాలని,ఆ తరవాతనే రాజ్యాంగం కోసం మాట్లాడే అర్హత కేసీఆర కు వుందని, తెలంగాణా పౌరులు ఉద్యమ వీరులు అని, కాని కేసీఆర్ మోసాన్ని జయించలేకపోతున్న అమాయకులని, తెలంగాణా కు దళిత ముఖ్యమంత్రి స్థానం, అమరుల త్యాగాలకు జరుగుతున్న అన్యాయం పై కేసీఆర్ సమాధానం చెప్పాలని, మత్తు మాటలతో రాజ్యాంగ సంక్షోభం కు కేసీఆర్ కుట్ర చేస్తున్నారని,రాష్ట్ర విభజన అనంతరం కూడా ప్రాంతీయ విబేధాలుతో తెలుగు వారి మధ్య విబేధాలకు ఆజ్యం పోస్తు రాజకీయ లబ్ది పొందాలనుకోవటం కేసీఆర్ కే చెల్లిందని, విభజన అనంతరం తెలంగాణా రాష్ట్రం ను ఎంత మేరకు అభివృద్ధి పరిచారో కేసీఆర్ చెప్పగలరా అని, అంబేద్కర్ పట్ల, దళితుల పట్ల కేసీఆర్ కు చిన్న చూపు వుందని, అంబేద్కర్ ప్రపంచం మెచ్చిన మేధావి అని మరచి రాజ్యాంగం రద్దు అని శాస్త్రీయత లేని మత్తు మాటలతో మరో హింసకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణ శ్రీనివాస్ అన్నారు. సభకు ఆర్పిసి నగర సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డివిఆర్ మూర్తి,కాసా రాజు,లంక దుర్గా ప్రసాద్, ఎండి హుస్సేన్, వర్ధనపు శరత్ కుమార్, దుద్దె సురేష్, మోర్త ప్రభాకర్, పిల్లాడి ఆంజనేయులు, వల్లి శ్రీనివాసరావు, కొల్లి సిమ్మన్న, రెడ్డి స్వర్ణలత, కోట సుశీల, బత్తుల సూర్యనారాయణ, మాసా అప్పాయమ్మ, నాగూరి అన్నపూర్ణ, మాసా సుభద్ర, కొలిమళ్ల లక్ష్మణరావు, కొల్లిమళ్ల అనంతలక్ష్మి, గోపాలవరపు గోపీచంద్, కొత్తపల్లి సుధాకర్, ఇళ్ల నాగ శైలజ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారుడు రషీద్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

**నవతరం పార్టీ జాతీయ కార్యదర్శి డా.గోదా రమేష్ కుమార్**



నరసరావుపేట.ప్రజాపాలన :లిఅండర్ 19 క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్ లో భారత జట్టు గెలుపొందడంలో వైస్ కెప్టెన్ షేక్ రషీద్ ఉత్తమ ప్రదర్శన కనబరచి భారతజట్టు గెలుపుకు కృషిచేయడం అభినందనీయమని నవతరంపార్టీ జాతీయ కార్యదర్శి డా.గోదా రమేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్ నగర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ అండర్ 19 క్రికెట్ వరల్డ్ కప్ భారతజట్టు విజయంలో వైస్ కెప్టెన్ షేక్ రషీద్ కీలక పాత్ర పోషించారని అన్నారు. సెమీ ఫైనల్స్ లో 94 పరుగులు, ఫైనల్స్ లో హాఫ్ సెంచరీ చేసి జట్టును విజయ తీరాలకు చేర్చారు అని ప్రశంసించారు. షేక్ రషీద్ తల్లిదండ్రుల స్వస్థలం గుంటూరు జిల్లాలోని, ప్రత్తిపాడు మండలం, పాత మల్లాయ పాలెం. వృత్తి రిత్యా వీరు నరసరావుపేట నియోజకవర్గంలోని, రొంపిచర్ల మండలంలోని, బుచ్చిపాపన్న పాలెంలో స్థిర పడ్డారని, రషీద్ విద్యాభ్యాసం నరసరావుపేట పరిధిలోనే కొనసాగుతుందని వారి తల్లిదండ్రులు తెలిపారని నిరుపేద కుటుంబంలో జన్మించిన షేక్ రషీద్ ఎంతోకష్టపడి క్రికెట్ రంగంలో రాణిస్తున్నారని రషీద్ తండ్రిబాలిషా ఆటోమొబైల్ షాప్ లో పనిచేస్తూ.. ఎన్నో వ్యయప్రయాసలు పడి తన కుమారుని రోజు బండిమీద 12 కిలోమీటర్లు తీసుకెళ్లి విద్యాభ్యాసం చేయించారని దీంతో పాటు ఆంధ్ర క్రికెట్ అకాడమీ- మంగళగిరిలో శిక్షణ ఇప్పించారని వారి కష్టఫలితమే ఈరోజు అండర్ 19క్రికెట్ లో భారత జట్టు విజయమని పేదరికం ప్రతిభకు అడ్డంకి కాదని..నిర్దిష్ట లక్ష్యం, పట్టుదల, మక్కువ, శ్రమ ఉంటే సాధించలేనిది ఏమి ఉండదని షేక్ రషీద్ నిరూపించాడని, యువత రషీద్ ను ఆదర్శంగా తీసుకొని వివిధ రంగాలలో రాణించాలని రమేష్ కుమార్ అన్నారు.

## మహనీయుల విగ్రహావిష్కరణ భూమి పూజ అవకాశం లభించటం మహభాగ్యం



పర్చూరు : :అంతర్జాతీయస్థాయిలో భారతదేశ కీర్తిపతాకను, ఎగురవేసిన మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, జాతీయస్థాయిలో ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పి, అవినీతిమచ్చలేని మహోన్నతుడైన రాజకీయనాయకుడిగా, పేరుపొందిన మాజీముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యల విగ్రహాలఆవిష్కరణకు సంబంధించిన, భూమిపూజకు హాజరయ్యేఅవకాశం లభించడం మహదాగ్యంగా భావిస్తున్నానని, తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. పర్చూరులో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహాలనిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో, జరిగిన భూమిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఏలూరి ముఖ్య అతిథిగా హాజరై, శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచి పోయే మహానుభావులు, ఆంధ్రజాతికి సూర్తిప్రదాతలు అయిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహాలను ఆవిష్కరించటం, భావి తరాల వారికి చరిత్ర గొప్పతనాన్ని చాటినట్లు అవుతుంది అన్నారు. కుల, మత, వర్గ రాజకీయా లకు అతీతంగా, మత సామరస్యాన్ని చాటుతూ, అన్ని సామాజికవర్గాల వారు సమిష్టిగా కలిసి, ఈ విగ్రహాలనిర్మాణానికి పూనుకోవడం చాలా ఆనందించదగిన విషయం అని హర్షం వ్యక్తం చేశారు. విగ్రహాల నిర్మాణ కమిటీ ప్రతినిధులను అభినందించారు. తన వంతు సహాయ సహకా రాలు ఎల్లవేళలా అందజేస్తామని హామీ ఇచ్చారు. భూమి పూజ అనంతరం ఎమ్మెల్యే ఏలూరిని, విగ్రహాల నిర్మాణ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే ఏలూరిని శాలువా కప్పి, మెమొంటో ఇచ్చి మర్యాదపూర్వకంగా సన్మానించారు.

### నిర్దేశిత గడువులోగా ఫిర్యాదుదారులకు తగు పరిష్కార మార్గం చూపాలి: ఎస్పీశ్రీ ఐశ్వర్య రస్తోగి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి :అర్బన్ జిల్లా ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి మరియు అడిషనల్ ఎస్పీ (లా%డ% ఓ) శ్రీమతి కె.లతామాధురి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు సామాన్య ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను వారు స్వీకరించి,వారి సమస్యలను విని, వాటి పూర్వాపరాలను అడిగి తెలుసుకుని వారికి రసీదులను అందించారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నిబంధనల, చట్ట ప్రకారం విచారణ జరిపించి ఫిర్యాదుదారుల సమస్యలు జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా ఫిర్యాదుదారులకు తగు పరిష్కార మార్గం చూపాలని సూచించడం జరిగింది.

### మాజీ సర్పంచ్ మర్రి సుబ్బారెడ్డి 49వజ న్మదిన వేడుకలు




రాజుపాలెం: దాతృత్వం కలిగిన వైఎస్ఆర్ పార్టీ రాజుపాలెం సీనియర్ నాయకుడు మర్రి సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు రాజుపాలెం మండలం వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆశ్రమంలో రాజుపాలెం ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరి చంద్రమౌళి ఆధ్వర్యంలో సోమవారం కేక్ కటింగ్ చేసిఆశ్రమంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు వృద్ధులకు సుబ్బా రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆశ్రమం చైర్మన్ గరికిపాటి శంకర్రావు మర్రి సుబ్బారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు ,బాసు లింగారెడ్డి ,గణపవరం సర్పంచ్ గనువల్లి వెంకటరమణ ,అంచులవారిపాలెం సర్పంచ్ అంచుల రామాంజనేయులు ,పుణ్యాల రామిరెడ్డి ,మర్రి జయభారత రెడ్డి బాసు రమణారెడ్డి ,బత్తుల వెంకటేశ్వర్లు కటకం ప్రకాష్ రెడ్డి ఆశ్రమం చైర్మన్ గరికపాటి శంకర్రావు పాల్గొన్నారు

## డిస్ట్రిక్ట్ కన్స్యూమర్స్ కోర్టు సభ్యులుగా రాయుడు శ్రీనివాసరాజు



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: రాజమహేంద్రవరం డిస్ట్రిక్ట్ కన్స్యూమర్స్ కమిషన్ సభ్యులుగా రాయుడు శ్రీనివాసరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయనను ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోడి సతీష్ నాయుడు,ఎక్స్ గవర్నమెంట్ ప్లీడర్ యార్లగడ్డ అశోక్ కుమార్,న్యాయవాదులు కంఠస్ఫూర్తి శ్రీనివాసరాజు, మధన్,రాజమండ్రి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ధర్నాలకోట వెంకటేశ్వరరావులు ఆయనను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ కన్స్యూమర్స్ కమిషన్ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## ప్రత్యేక పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నరసరావుపేట. ప్రజా పాలన :శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి 8వ వార్షిక శాంతి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి .నరసరావుపేట పట్టణంలోని బరంపేటలో గల శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి 8వ వార్షిక శాంతి కళ్యాణ మహోత్సవంలో శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మూరబోయిన శ్రీను , గొట్టిపాటి వేంకటేశ్వర్లు , హనుమంత రావు ఇతర ప్రముఖులు పాల్గన్నారు.

# జగన్ ప్రభుత్వం కులాలు, మతాలు, పార్టీలు ఎన్నడూ చూడదు !!: మంత్రి పేర్ని నాని



మచిలీపట్నం ప్రజా పాలన ప్రతినిధి : కులాలకు, మతాలకు పార్టీలకతీతంగా అర్హులైన అందరికీ ఇళ్ల స్థలాలు, పింఛన్లు అందజేయడం జరిగిందని రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య ( నాని ) వక్కాణించారు. సోమవారం ఉదయం ఆయన తన కార్యాలయం వద్దకు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కలుసుకొని వారి ఇబ్బందులను అడిగి తెలుసుకొని అనేక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. తొలుత మచిలీపట్నం మండల పరిధిలోని ఒక గ్రామ నాయకుడు మంత్రి పేర్ని నానిను కలిసి మన పార్టీకి చెందిన వారికన్నా వేరే పార్టీకి చెందిన ముఠాకు ఇళ్లస్థలాలు పెన్షన్లు మంజూరవుతున్నాయని, మన పార్టీ వారికి రావడం లేదని ఆయన ఆరోపించారు. ఈ విషయమై స్పందించిన మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సిఫార్సు చేసినవారికి ఇచ్చిన మాదిరిగా ఈ ప్రభుత్వంలో సాధ్యం కాదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు మంజూరయ్యాయని, అలాగే ప్రతి ఒక్కరు కూడా పెన్షన్ పొందే అవకాశం ఉందన్నారు. ఏదైతే మన సచివాలయాలు ఏర్పడ్డాయో ఆయా సచివాలయాల్లో నోటీస్ బోర్డ్ లో పెన్షనర్ల అర్హత వివరాలను తప్పకుండా తెలియజేస్తున్నారన్నారు. ఎవరెవరికి అర్హత ఉంది అన్న వివరాలు, అర్హత లేని వారి వివరాలు సైతం తెలియచేస్తున్నారని , అలాగే అర్హత ఎందువలన లేదని సమాచారాన్ని నోటీస్ బోర్డు నందు చూపించడం జరుగుతుందని మంత్రి పేర్ని నాని తెలిపారు. స్థానిక 50 డివిజన్ ( టెంపుల్ కాలనీ ) కు చెందిన మహతి శివరాజు అనే వృద్ధుడు మంత్రిని కలిసి తన అనారోగ్య సమస్య తీవ్రతను చెప్పారు. గత కొంతకాలంగా క్యాన్సర్ కణితితో ఎంతో ఇబ్బంది పడుతున్నానని, ఒకసారి తొలగించితే మరలా అదే పరిణామంలో పెరుగుతుందని దయతో తమరు వైద్య సహాయం చేయించాలని వేడుకొన్నారు. ఈ విషయమై మంత్రి పేర్నినాని ఆరోగ్య సంబంధిత వ్యవహారాలు చూసే తన వ్యక్తిగత కార్యదర్శి నాగరాజుతో మాట్లాడుతూ, ఆయన వివరాలు తీసుకొమ్మని ఆదేశించారు , మణిపాల్ ఆసుపత్రిలో క్యాన్సర్ వైద్య నిపుణుని వద్దకు మనమే పంపుదామని మంత్రి అన్నారు. స్థానిక మందులగూడెం సమీపంలోని నారాయణపురంకు చెందిన తాడిశెట్టి రామయ్య మంత్రికి తనకు వినికిడి లోపం వచ్చిందని దాంతో ఇబ్బంది పడుతున్నానని హియరింగ్ ఎయిడ్ పరికరం ఇప్పించాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నరేంద్ర వర్మ



బాపట్ల ప్రజాపాలన :బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ ఉద్యోగి సలగల ఎలీషా రావు కుమారుడి వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులైన జాయ్ ప్రిన్స్, షషి ప్రియ లను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు పోలిట్ బ్యూరో సభ్యులు, నక్కా ఆనందబాబు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ, తాత జయప్రకాశ్ నారాయణ, సలగల రాజశేఖర్ బాబు,మానం విజేత, పల్లం సరోజినీ, మానం శ్రీనివాసరావు,ఏపూరి భూపతి రావు, నన్నపనేని సులోచన, కుర్రా దనేంద్ర కుమార్,పేరలి ప్రతాప్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు...పాల్గొన్నారు.

## ప్రజలకు విపత్తులో అండగా నిలిచేందుకు కృషి చేస్తున్న నాయకుడు మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ : జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కృష్ణాజిల్లా అవనిగడ్డలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని మచిలీపట్నంలో స్పందన కార్యక్రమంలో కృష్ణా జిల్లా కలెక్టర్ జే.నివాస్ కు మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ వినతిపత్రం సమర్పించారు. కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా కృష్ణా జిల్లాను రెండుగా విభజిస్తూ ప్రతిపాదించే సందర్భంలో అవనిగడ్డ కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరారు. పూర్వ దివితాలుకాలోని మండలాలైన అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, మోపిదేవి, చల్లపల్లి, మంటసాల, మొవ్వ మండలాలతో కొత్తగ రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయవలసిన అవసరమెంతైనా ఉందన్నారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాలు సముద్రతీరమునకు అతి దగ్గరగా ఉన్న మండలాలని, ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాల సమయములో సత్వర చర్యలు తీసుకొనుటకు ఆలస్యం అవుతుందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన అవనిగడ్డలో డివిజన్ స్థాయిలో జ్యూడిషియల్ సీనియర్ సివిల్ జడ్జి (సబో కోర్టు), సబ్ జైల్, పోలీసు శాఖకు చెందిన సబ్ డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయము అన్నీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## అన్నదాతలతో కలిసి చిత్రాన్ని వీక్షిస్తానని తెలిపిన ఎమ్మెల్యే మల్లాది విష్ణు

### సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణుతో ఆర్.నారాయణ మూర్తి భేటీ



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : నటుడు, దర్శక, నిర్మాత ఆర్.నారాయణమూర్తి.. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణుని ఆంధ్రప్రభ కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్వీయ దర్శకత్వంలో నిర్మించి తెరకెక్కించిన 'రైతన్న' చిత్రం మార్చి నెలలో విడుదల కానున్న నేపథ్యంలో సినిమాను చూడాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర వ్యవసాయ చట్టాలతో రైతులు ఏ విధంగా నష్టపోతున్నారో తెలిపేలా చిత్రాన్ని తెరకెక్కించినట్లు ఆర్ నారాయణమూర్తి తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతుకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కమిటీ సిఫార్స్ లను అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం వాటికి చట్టబద్దత కలిపించిన నాడు రైతు రాజుగా నిలుస్తాడని తెలిపారు ఆర్. నారాయణమూర్తి.సమాజంలో మార్పుకోసం, సామాజిక న్యాయం కోసం అనుక్షణం తపిస్తూ సినిమాలు తీస్తున్న ఆర్.నారాయణమూర్తి అంటే ప్రత్యేక అభిమానమని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ప్రజాచైతన్యం కోసం, పెట్టుబడి, భూస్వామ్య వ్యవస్థల రద్దు కోసం ఆర్.నారాయణమూర్తి తీసిన ఎన్నో విప్లవాత్మక చిత్రాలు విజయవంతమై ప్రేక్షకుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. రైతులను కూలీలుగా మార్చే కేంద్ర చట్టాలను రద్దు చేయాలని నటుడు నారాయణమూర్తి తీసిన రైతన్న సినిమాను సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు. రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు అన్నారు. రైతుల ముంగిటకే వ్యవసాయ పథకాలను తీసుకురావడమే కాకుండా.. రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ఈ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. వైఎస్సార్ రైతు భరోసా, ఉచిత విద్యుత్, ఉచిత పంటల బీమా పథకం, రాయితీ విత్తనాలు, పురుగుమందులు, యాంత్రీకీకరణ పరికరాలు వంటి సంక్షేమ పథకాలతో జగనన్న ప్రభుత్వం రైతులను ఆదుకుంటోందని చెప్పుకొచ్చారు. రైతులు తమ సొంత కాళ్లపై నిలబడేలా ఈ ప్రభుత్వం వారిలో ఆత్మవిశ్వాసం నింపుతోందన్నారు. అటువంటి రైతన్నలకు లాభం కలిగించే విధంగా తెరకెక్కించిన ఈ చిత్రాన్ని రైతు సోదరులతో కలిసి చూస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. సినిమా విజయవంతం కావాలి అని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## క్రికెటర్ రషీద్ కు శుభాకాంక్షలు తెలిపిన డా.చదలవాడ




నరసరావుపేట.ప్రజాపాలన :బిఅండర్ 19 ప్రపంచ వరల్డ్ కప్ పోటీల్లో టీమ్ ఇండియా తరపున మన నరసరావుపేట నియోజకవర్గానికి చెందిన షేక్ రషీద్ టీమిండియా వైస్ కెప్టెన్ గా ఉండటమే కాకుండా సెమీ ఫైనల్స్ ఫైనల్స్ నందు జట్టులో కీలకంగా ఆడి టీమిండియాను గెలిపించాడు. ఆటలో ప్రత్యేకతను ప్రదర్శించి ఇండియా గెలుపులో విశేష కృషి చేసిన రషీద్ కు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. ఇండియాకు వచ్చిన తర్వాత పార్టీ కార్యాలయానికి ఆహ్వానించి క్రికెటర్ రషీద్ ను ఘనంగా సత్కరించనున్నట్లు ఆయన తెలిపారు.

## అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు



పర్చూరు : వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ్ంలో తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరుఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని రైతులందరికీ సకాలంలో నీరుఅందేలా, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని, పర్చూరు నియోజకవర్గంతోపాటు బాపట్ల పార్లమెంటు పరిధి, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, రైతాంగం సుభిక్షంగా ఉండేలా దీవించాలని కోరుతూ ప్రత్యేకపూజలు నిర్వహించారు. తొలుత ఆలయ చైర్మన్ శ్రీరాంసుబ్బారావు,ఆలయకమిటీ ప్రతినిధులు, నాయకులు, ఎమ్మెల్యే ఏలూరికు,పూర?కుంభంతో ఘనస్వాగతం పలికారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్రకార్యదర్శి సలగలరాజశేఖర్ బాబు, తెలుగు దేశంపార్టీ వాణిజ్యవిభాగం రాష్ట్రఅధ్యక్షులు డుండిరాకేష్, నగరఅధ్యక్షుడు అగ్నిగుండాల వెంకటకృషా?రావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ డివిజన్ ఆఫీస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన అర్బన్ జిల్లా ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి : అర్బన్ జిల్లా ఎస్పీ శ్రీ ఐశ్వర్య రస్తోగి, సోమవారం ట్రాఫిక్ డివిజన్ ఆఫీస్ ను ఆకస్మిక తనిఖీ చేసి ట్రాఫిక్ స్టేషన్ పని తీరు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ సేఫ్టీ, స్వైర,విహారం, చేసేవారికి క్రమశిక్షణ పెంచడం, నగరంలో ట్రాఫిక్ జామ్లనేవి లేకుండా చేయడం, ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఆధునీకరించటం, ట్రాఫిక్ కట్టడితో పాటు ప్రమాదాలకు చెక్ పెట్టడం గురించి, నగరంలో వన్ వే ట్రాఫిక్ అమలు, ఆపోజిట్ డ్రైవింగ్ చేసె వారిపై చర్యలు, అలాగే, రాజమహేంద్రవరం అర్బన్ జిల్లా నందు ప్రమాదాలు ఎక్కువుగా జరగకుండా నివారణకు చర్యలు తీసుకోవాలి అని, బ్లాక్ స్పాట్ లను గుర్తించి, నేషనల్ హైవే అథారిటీ వారితో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని, ట్రాపిక్ రద్దీ ని తగ్గించేందుకు ప్రణాలికలు రూపొందించటం మరియు ఇతర అంశాలపై ట్రాఫిక్ డివిజన్ డిఎస్పి శ్రీ కె.వి.యన్ వరప్రసాద్ మరియు ట్రాఫిక్ సి.ఐ తో చర్చించారు. అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారికీ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి డిఎస్పీకి తగు సూచనలు ఇచ్చారు.

## బురఖా మా జన్మహక్కు



నరసరావుపేట .ప్రజాపాలన :బురఖ మా జన్మ హక్కు, దానిని నిషేదించటం ఎవరి తరం కాదు అని నరసరావుపేట ఎం .ఐ.ఎం పార్టీ నాయకులు అన్నారు సోమవారం ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం స్థానిక పనస తోట లో జరిగిన కార్యక్రమం లో %ఎఱఎ% మహిళా నాయకురాలు, సల్మా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర అధికార బిజెపి పార్టీ ముస్లిం లపై విషం చిమ్మటం దారుణం అని బెట్టి పడవో బెట్టి బచావో అంటే ఇదేనా అని కర్ణాటక లో ముస్లిం విద్యార్థిలను బురఖ తో కాజేజిలకు రావద్దు అనటం ధారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు .ఇస్లాం పుట్టినప్పటి నుంచి బురఖ ధరించట్టం ఇస్లాం యొక్క ధర్మం అని తెలిపారు,, ఇస్లాం మతాన్ని లేకుండా చేయటం ఎవరి తరం కాదు అని తెలిపారు, కొన్ని దేశాలు బురఖాను నిషేదించిన వెంటనే ఆ దేశాలు ఎలా నాశనం అయినాయో మన కళ్ళముందు కనబడాయి ఉదాహరణ చైనా, కరోనా తో అతలాకుతలం అయి వెంటనే చైనా దేశ అధ్యక్షులు మజీద్ కి వెళ్లి క్షమాపణ ఆ అల్లాహ్ కోరాడు, ఇలాగే ఇప్పుడు కర్ణాటక రాష్ట్ర%శ% లో కూడా అదే పరిస్థితి,, ఒకరి మత విశ్వాస, పై పెత్తనం చేయాలనుకోవటం ముర్కత్వం అవుతుంది అని ముర్కులకు రాజ్యాధికారం ఇలాంటి పరిస్థితులు వస్తాయి అని తెలిపారు కర్ణాటక రాష్ట్ర బిజెపి ప్రభుత్వం, బురఖ పై నిషేధం వెతివేయాలని డిమాండ్ చేశారు ముస్లిం సమాజానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో దేశ వ్యాప్తంగా నిరసన లు కొన్నాశాగుతాయి తెలిపారు. ఈ కార్యక్రమం %ఎఱఎ% పార్టీ మహిళలు గౌసియా, నరజహాన్ రంజాన్ బి మాబుల బషీరన్ షర్మిల జానభి గౌసియా,, %ఎఱఎ% పార్టీ జిల్లా నాయకులు మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## శుభోదయం చేనేత సొసైటీ భవన నిర్మాణ శంకుస్థాపన అభినందనీయం




చీరాల : సొంతమగ్గాలపై ఏవిధమైన అవినీతికి తావులేకుండా, నడుస్తున్న శుభోదయ చేనేత సహకార సంఘం, సొంత నిధులతో భవన నిర్మాణ శంకుస్థాపన చేయటం, ఆనందకరమైన విషయం అని చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల మోహనరావు అన్నారు. దేవాంగపురి అయోధ్యనగర్ వాటర్ప్లాంట్ సమీపంలో, చేనేత జౌళి శాఖ ప్రకాశం జిల్లా సహాయ సంచాలకులు బి.ఉదయ్కుమార్ చేతుల మీదగా, పర్సన్ ఇన్చార్జి సజ్జా శ్రీనివాసరావు, చంద్రిక దంపతుల ఆధ్వర్యంలో, ఈ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందరరేగా పలువురు వక్తలు మాట్లాడుతూ, చేనేత రంగం స భనుండి కరోనా తర్వాత కుదేలయిన సందరరేలోనూ చాలా వరకు సొసైటీలు రికార్డుల లో ఉండి,వాస్తవంలో సున్నా గా ఉండే ప్రతికూల పరిస్థితుల్లో అవినీతికి తావు లేకుండా సొసైటీ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల మోహన్ రావు తో పాటు రాష్ట్ర దేవాంగ వెలౌరే అసోసియేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షులు దేవన. వీరనాగేశ్వరరావు, కె. హనుమంతరావు, మేడా.వెంకట్రావు, పొదిలి శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు నాగేశ్వరరావు తదితర ఆయా రంగాల ప్రముఖులు, అసిస్ట్, ఇతర స్వఛరేదసంస్థల ప్రతినిధులు, వివిధ సొసైటీల పర్సన్ ఇన్చార్జిలు, చేనేత కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య గోశాల కళాశాలలో చనిపోయిన విద్యార్థి ఆత్మహత్యపై సమగ్రమైన విచారణ జరిపించాలి: ఎస్ఎఫ్ఐ



కంకిపాడు మండలం చైతన్య గోశాల క్యాంపస్ లో ఇంటర్ సెకండియర్ చదువుతున్న జగన్నాథ్ రెడ్డి ఆత్మహత్యపై సమగ్రమైన విచారణ జరిపించాలని కోరుతూ స్పందనలో జిల్లా కలెక్టర్ కి ఎస్ఎఫ్ఐగా అర్జీ ఇవ్వడం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ మరియు గర్ల్స్ కన్వీనర్ కవిత మాట్లాడుతూ తరచూ కార్పొరేట్ కళాశాలలు అయిన చైతన్య, నారాయణ హాస్టల్ క్యాంపస్ లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. హాస్టల్లో ఉండి చదువుకునే విద్యార్థులుపై యాజమాన్యాలు మార్కులు, ర్యాంకులు పేరుతో తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఘటనలు జరిగినప్పుడు మాత్రమే అధికారులు తూతూమంత్రంగా స్పందిస్తున్నారు కానీ ఆత్మహత్య నివారణ చర్యలు చేపట్టడం లేదన్నారు. కార్పొరేట్ హాస్టల్లో నిరంతర పర్యవేక్షణ కొరవడింది అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు, వారిలో మనోధైర్యాన్ని నింపేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని అన్నారు. నీరజారెడ్డి, చక్రపాణి కమిటీ సిఫార్సులను అమలు చేయాలని కోరారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో తనిఖీలు నిర్వహించి అనుమతి లేకుండా నడుస్తున్న విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## 10వ తేదీన కలెక్టరేట్ల ముట్టడిని జయప్రదం చేయండి



ఉండి, ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) : వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీచేసి నిరుద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన విద్యార్థి, యువజన, నిరుద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలుగు యువత నరసాపురం పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి, నారా లోకేష్ యువజన పౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బురిడి రవిబాబు పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏటా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని పాదయాత్రలో బూటకపు వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని గాలికొదిలేశారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం గత రెండేళ్లుగా కోచింగ్ సెంటర్లలో ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు ఆర్థిక భారంతో సతమతమవుతున్నారని ఆయన అన్నారు. అనేక మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో జాదూ క్యాలెండర్ను విడుదల చేసిన జగన్మోహన్ రెడ్డి ఇప్పటి వరకు ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం దారుణమన్నారు. పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 15 వేల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని రవిబాబు డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ ఆదుకోవాలన్నారు. వీటితో పాటు దేవాదాయ, రెవెన్యూ, పంచాయతీరాజ్, సంక్షేమ శాఖ, ఇరిగేషన్, డ్రైనేజీ, విద్యుత్ శాఖ, ఆరోగ్యశాఖ తదితర శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వాలంటీర్, బ్రాందీ షాపులు, మటన్ షాపులు, సచివాలయం తదితర ఉద్యోగాలతో యువతకు ఏ మాత్రం ఉపయోగం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగాలను మంజూరుచేసి నిరుద్యోగులకు ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నెల 10వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి నిరుద్యోగులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రవిబాబు పిలుపునిచ్చారు.

## ధవళేశ్వరం గ్రామంలో పర్యటన చేసిన రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్



రాజమండ్రి (రూరల్): ప్రజా పాలన ప్రతినిధి: రాజమండ్రి రూరల్ నియోజకవర్గం రూరల్ మండలం ధవళేశ్వరం గ్రామంలో కాటన్ పేట, క్వారీ కెనాల్ ప్రాంతాల్లో పర్యటన చేసిన రాజమహేంద్రవరం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్.స్థానికుల ఫిర్యాదు మేరకు రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ గారు ధవళేశ్వరం గ్రామంలో కాటన్ పేట, క్వారీ కెనాల్ ప్రాంతంలో ప్రజలకు చేరువుగా స్థానిక నాయకులతో కలిసి ద్విచక్రవాహనంపై వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ ఆకస్మిక తనిఖీలు చేశారు.ఈ పర్యటనలో కాటన్ పేట నందు గల ఉర కాలువ ను పరిశీలించారు, స్థానికూలు తమ సమస్యలు చందన నాగేశ్వర్ గారికి వివరించారు. డ్రైనేజీ వ్యవస్థ తో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వీటికి సరైన పరిష్కారం దిశగా కృషి చేయాలని చందన నాగేశ్వర్ కోరారు. చందన నాగేశ్వర్ స్పందిస్తూ త్వరలోనే కాటన్ పేట ఉర కాలువ ను ప్రక్షాళన చేసే విధంగా కృషి చేస్తానన్నారు.అనంతరం ర్.డబ్ల్యూ.స్ మరియు పంచాయతీ అధికారులతో మాట్లాడుతూ ఈ సమస్యల పై అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారినికి నివేదిక ఇవ్వాలని కోరారు.తక్షణమే డ్రైనజీల్లో గల సిల్ట్ ను తొలగించాలని, పరిసర ప్రాంతాల్లో గల తుప్పలను తొలగించాలి అని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తలారి ప్రసాద్, ఎల్.వి.ప్రసాద్, బర్రె సుబ్బారావు, రేగుల రాజు, పేరబత్తుల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లలో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించకుంటే రద్దు చేస్తాం



గుడివాడ: ప్రభుత్వ ఇళ్ల స్థలాల మొదటి ఫేజ్ లబ్ధిదారులు ఈ నెలాఖరులోపు తమకు కేటాయించిన ఫ్లాట్లలో ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించకుంటే వాటిని రద్దు చేస్తామని గుడివాడ ఆర్డిఓ శ్రీను కుమార్ ప్రకటించారు.ప్రభుత్వం అందిస్తున్న లక్ష నలభై వేల మెటీరియల్ను సద్వినియోగం చేసుకొని, నెలాఖరు లోపు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించకుంటే సంబంధిత ఫ్లాట్ లను రద్దుచేసి, తిరిగి కొత్తగ దరఖాస్తు చేసుకున్న అర్హులకు కేటాయిస్తామని , ఇళ్ల స్థలాల లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ పరిధిలోని వాలంటీర్ల వద్ద పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని ఆర్డిఓ శ్రీను కుమార్ చెప్పారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలపై జోక్యం చేసుకోవాలి



చిలకలూరిపేట:(ప్రజా పాలన) ఫ్యాప్టో ఉద్యమ కార్యాచరణలో భాగంగా సోమవారం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరూ 7వతేది నుంచి వారం రోజుల పాటు నల్ల బ్యాడ్జస్ ధరించి విధులకు హాజరగుటద్వారా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని,నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11వతేదీనా 13 జిల్లాల కలెక్టర్ లకు వినతిపత్రాల సమర్పించుట ఆదుపరి 12వతేదీనా కలిసి వచ్చే ఉద్యోగ , ఉపాధ్యాయ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం విజయవాడ నందు నిర్వహించుటం జరుగుతుందని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అందరూ ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని చిలకలూరిపేట ఫ్యాప్టో నాయకులు పోటు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.. పీఆర్సీ ఫిట్ మెంట్ 27శాతం తగ్గకుండా ఇవ్వాలని పాత హెచ్ ఆర్ ఏ కొనసాగించాలని, సి పీ యస్ రద్దు చేయాలని. రికవరీ ఆపాలని ఈవిషయం లో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని 13లక్షల ఉపాధ్యాయ ఉద్యోగుల పెన్ష నర్స్ పక్షాన డిమాండ్ చేస్తూ అన్ని మా పాఠశాల లో నల్ల బాడ్జి ల తో నిరసన తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పట్టణంలో నెలకొన్న మురుగు నీటి పారుదలకు శా శ్వత పరిష్కారం:ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహ న్ రావు



నందిగామ ఫిబ్రవరి 7 ప్రజాపాలనప్రతినిధి: పట్టణం లోని 3 వార్డులో నూతనంగా నిర్మించనున్న సీసీ డ్రైనేజ్ నిర్మాణానికి శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దకాలంగా ప ట్టణంలో నెలకొన్న మురుగు నీటి పారుదల సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నా మ న్నారు ,గత ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలు పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చే శారు ,ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుం దని తెలిపారు నందిగామ పట్టణంలో రూ.10 కోట్ల వ్యయంతో సిసి డ్రైనేజీ ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించామని అందులో భాగంగానే నేడు పట్ట ణంలోని 3 వ వార్డులో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.80,34,600/- లతో మేజర్ సీసీ డ్రైనేజ్ నిర్మాణా నికి శంకుస్థాపన నిర్వహించినట్లు తెలిపారు.అదే వి ధంగా భవిష్యత్తులో పట్టణంతో పాటు నియోజకవర్గా న్ని అన్ని రకాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు గు రిచేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మో హన్ రావు పేర్కొన్నారు ,అనంతరం డ్రైన్ ల నిర్మాణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు ,ఈ కార్యక్రమంలో నగర పం చాయతీ చైర్మన్ ,కమిషనర్ ,వైస్ చైర్మన్ లు,కౌ న్సి ల్ మరియు కోఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 24 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి07:ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో 24 అడగుల అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతీష్టాపన కనులపండుగా సాగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ , ఉంగుటూరు ద్రోణవల్లి తహసీల్దార్ వనజాక్షి లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఆగిరపల్లి వాస్తవ్యులు రత్నాకరం వెంకట రామకృష్ణ చార్యులు శిష్య బృందం వేద మంత్రోర్చనల మధ్య అశ్విని నక్షత్రయుక్త కుంభలగ్న , పుష్కరాంశం త్రయాహ్నిక దీక్షతో వీరభద్ర విశ్వేశ్వరరెడ్డి దంపతులచే అంజనేయ శిలా విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ కలశాల ఉరేగింపు నిర్వహించారు. ఉదయం నుంచి అగ్ని ఆరాధనలు , అంజనేయమూల మంత్ర హోమం , గత్వపూజ , ధాతృన్యాసం , రత్న న్యాసం , బీజ న్యాసం ప్రాణ ప్రతీష్ఠ ,కుంభాభిషేకం, మహా పూర్ణాహుతి , శ్రీ సీతారామస్వామి వార్ల శాంతి కల్యాణం విశేష పూజలు వైభవోపేతంగా నిర్వహించారు అంజనేయ విగ్రహ ప్రతిష్ఠస్థాపన 30 ఏళ్ల చిరకాల వాంఛ నేరవేరినందకు గ్రామస్తులు అనందం వ్యక్తం చేస్తున్నారు.శంకుస్థాపన చేసిన నాలుగు నెలల్లో విగ్రహ నిర్మాణం పూర్తి చేశారు. భక్తులు కోసం ఏర్పాటు చేసి అన్న సమారాధన ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ప్రారంభించారు. ఎమ్మెల్యే వంశీ స్వయంగా భక్తులకు ఆహార పదార్థాలు వడ్డించారు. విగ్రహ ప్రతిష్ఠకు సహాయ సహాకారాలు అందజేసి ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అభయాంజనేయ భక్త సమాజం కమీటి సభ్యులు వింతా తిరుమల రెడ్డి ,భీమవరపు శ్రీనివాసరెడ్డి , కలకోటి రామకోటిరెడ్డి , ఆళ్ల రామిరెడ్డి , కొల్లి వీరారెడ్డి , సర్పంచ్ లాం దిబోరా , ఉప సర్పంచ్ వింతా ఆదినారాయణ రెడ్డి , ఎంపీపీ పులపాక ప్రసన్న లక్ష్మీ , వైకాపా మండల కన్వీనర్ వింతా శంకరరెడ్డి , గ్రామ పార్టీ వింత శ్రీనివాసరెడ్డి , అవుతు నాగిరెడ్డి , శనగల శ్రీనివాసరెడ్డి , వజ్రాల శ్రీనివాసరెడ్డీ , శనగల సుజాత ,మండల వైకాపా అధ్యక్షుడు గుడిసే బాలస్వామి , నక్కా గాంధీ, కోమ్మా కోట్లు , అర్వీఆర్. కోనేరు సుబ్బారావు ,భీమవరపు యేతంద్ర రామకృష్ణ (రాము) కృష్ణారెడ్డి , రాంబాబు, కొమరవల్లి కిరణ్ , గొన్నూరు సీమయ్య గ్రామ పంచాయతీ ఈవో, విజయకుమార్ , వీఆర్వో సునీల్ పలు శాఖల అధికారులు ,సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజంపట్ల బాధ్యతగా ఉండాలి



నరసాపురం, ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) : నరసాపురం మండలం ఎల్ బి చర్ల గ్రామంలో సోమవారం వై.యన్. కళాశాల ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్. స్పెషల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా వై.యన్.కళాశాల డీన్ డా. గంధం శ్రీరామకృష్ణ ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్దులు సేవాభావంతో ఉంటూ సమాజం పట్ల భాద్యతగా వ్యవహరించాలని అన్నారు. సమాజం పట్ల భాధ్యత అంటే వివరిస్తూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, వెహికల్ డ్రైవ్ చేసేటప్పుడు సెల్ ఫోనులో మాట్లాడకుండా డ్రైవ్ చేయాలనీ, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రైల్వేగేటు వేసినప్పుడు రైల్వే గేటును తప్పించుకుని వెళ్లరాదని, సేఫ్టీ రూల్స్ ను తప్పకుండా ప్రతి ఒక్కరు భాధ్యతతో పాటించాలని ఆయన వివరించారు. స్టేజి మీద ఎలా మాట్లాడాలో వలంటీర్లకు డా. గంధం శ్రీరామకృష్ణ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు మాస్కులను పంపిణిచేసారు. సేఫ్టీ రూల్స్ పట్ల గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వందమంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుబ్బల యమునా భానుమూర్తి, ఎం.పి.టి.సి. ఎం.బాబురావు, వైసిపి గ్రామ అధ్యక్షుడు బొడ్డు ఆశీష్ కుమార్, ఉప-సర్పంచ్ కటకంశెట్టి మామాజీ, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ ఆర్.వి. సత్యనారాయణ , ఎస్. యాకోబు మరియు వలంటీర్లు పాల్గొన్నారు.

## యుఎస్ అగ్రీ సీడ్స్ ఎస్డబ్ల్యూ 413 మిరప రకంతో అధిక దిగుబడులు. సీనియర్ మేనేజర్ సుబ్బారెడ్డి





చిలకలూరిపేట:(ప్రజా పాలన)ప్రముఖ విత్తన తయారీ కంపెనీ యుఎస్ అగ్రీ సీడ్స్ వారి ఉత్పత్తులలో ఒకటైన ఎస్డబ్ల్యూ 413 మిరప రకం రైతులకు అధిక దిగుబడులు ఇస్తున్నట్లు ఆ కంపెనీ సీనియర్ టెర్రిటరీ మేనేజర్ భీమనాథుని సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఇర్లపాడు గ్రామానికి చెందిన రైతు సిరిబోయిన కోటేశ్వరరావు కు చెందిన మిరప వ్యవసాయ క్షేత్రంలో సోమవారం క్షేత్ర స్థాయి ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రదర్శనకు వచ్చిన రైతులతో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులను తట్టుకుని ఎస్డబ్ల్యూ 413 మిరప రకం రైతులకు అండగా నిలుస్తున్నట్లు వివరించారు. మంచి రంగుతో పాటు అధికమైన కారం శాతం ఈ వంగడం ప్రత్యేకతని, పూతలో ఎక్కువ శాతం పంట ఉత్పత్తికి దోహదపడుతుందని రైతులకు తెలియజేశారు. క్షేత్ర స్థాయిలో పంటను పరిశీలించిన రైతులు మిరప కాయ బరువు, కాయలో ఎక్కువ గింజలు ఉండడం పట్ల తమ సంతృప్తిని వ్యక్త పరిచారు. పొలంలో తలకాపు అధికంగా ఉండడాన్ని గమనించిన రైతులు ఎస్డబ్ల్యూ 413 మిరప రకం అధిక దిగుబడులు ఇస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్త పరిచారు. ఈ క్షేత్ర స్థాయి ప్రదర్శనకు మండలంలోని నాదెండ్ల, అప్పాపురం, ఎండుగుంపాలెం, బుక్కాపురం, కనపర్రు, అమీన్ సాహెబ్ పాలెం, చందవరం, గణపవరం, తూబాడు గ్రామాలతో పాటు కోమటినేని వారిపాలెం, గుత్తావారిపాలెం, యడ్లపాడు లకు చెందిన రైతులు హాజరవగా, చిలకలూరిపేట వాసవీ ఎంటర్ప్రైజెస్ యజమాని శ్రీనివాసరావు, కంపెనీ ప్రతినిధులు జి. సాయి, ఐ. సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## టిడ్కో ఇళ్ల పై మీనమేషాలు: డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట.ప్రజాపాలన :బితెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్ని వసతులతో పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్ల పంపిణీ విషయంలో వైసీపీ ప్రభుత్వం మీనమేషాలు వేస్తుందని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట పట్టణంలో స్థానిక మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్ నందు జరిగిన ప్రజా చైతన్య యాత్రలో పాల్గొన్న డా.చదలవాడ మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో 3.18 లక్షలు, నరసరావుపేట నియోజకవర్గంలో 1504 టిడ్కో గృహాలు నిర్మిస్తే వాటిని లబ్ధిదారులకు అందకుండా వైసిపి ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.టిడ్కో ఇళ్ల పై వైసీపీ ప్రభుత్వం చేసిన ఏడు వేల కోట్ల రూపాయల రుణాలు ఏమి చేశారో సమాధానం చెప్పాలన్నారు. అర్హులందరికీ గుర్తించి పేదలకు టిడ్కో గృహాలు నిర్మిస్తే లబ్ధిదారులకు అంద చేయకుండా పేదల జీవితాలతో వైసిపి ప్రభుత్వం ఆటలాడుతు%శీ%దన్నారు. పేదలకు కేటాయించిన గృహాలను వెంటనే అందజేయాలని లేనియెడల పేదల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ ప్రజా చైతన్య యాత్రలో వనమా పవన్,కొత్తమసు మెహర్,వనమా శివ,మాజేటి వెంకటేష్, గట్టుపల్లి సత్యనారాయణ,కొత్తూరి హనుమంతరావు,కాకుమాను వెంకట్రావు,నాగవరపు ప్రసాద్,అత్తులూరి సుబ్బారావు, మాజేటి పుల్లారావు,కోట ప్రసాద్, పువ్వాడ శ్రీనివాసరావు,దేసు శ్రీనివాస్ రావు,గుంటూరు అప్పారావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి కి గాయాలు



పొన్నూరు ఫిబ్రవరి7( ప్రజా పాలన ప్రతినిధి) :మద్యం మత్తులో వాహన ప్రయాణాలు క్షేమం కాదని అటు ప్రభుత్వాలు ఇటు అధికారులు పదే పదే మొత్తుకుంటున్నా కొందరికి పట్టడం లేదు. ఫలితంగా మందుబాబులు రోడ్డు ప్రమాదాల పాలై అంగవైకల్యం తో పాటు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తాజాగా చేబ్రోలు గ్రామం నుండి నారాకోడూరు మార్గ మధ్యంలో ఎస్ వి ఎస్ పి స్పిన్నింగ్ మిల్ ఎదుట సోమవారం మధ్యాహ్నం వింజనంపాడు కు చెందిన వ్యక్తి మితిమీరిన మద్యం సేవించి జి బి సి ప్రధాన రహదారిపై తనకు తానుగా ద్విచక్రవాహనంపై నుండి పడి గాయాల పాలయ్యాడు. ముక్కు, చేతులకు, బలమైన గాయాలు అయ్యాయి. తోటి ప్రయాణికులు బండ్లు నిలిపి 108కి సమాచారం అందించారు. క్షతగాత్రుడి పూర్తి వివరాలు సహాయకులు తెలుసుకునే ప్రయత్నం చేయగా తాను ఇంజనం పాడు కు చెందిన వ్యక్తిని అని తెలుపుతూ తూలుతున్నాడు.ఓవైపు మద్యం మత్తు మరోవైపు తీవ్రమైన గాయాలతో మాట్లాడ లేక పోతున్నాడు.

## విజ్ఞాన్స్ నిరుల అధ్యాపకునికి పీహెచ్‌డీ



గుంటూరు.ప్రజాపాలన :గుంటూరు, పలకలూరు రోడ్లోని విజ్ఞాన్స్ నిరుల ఇంజినీరింగ్ కళాశాలలో సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగానికి చెందిన గొట్టిపాటి సీతారాములుకు గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ " మేథమేటికల్ మెథడ్స్ ఫర్ స్పెక్ట్రమ్ ఆప్టిమైజేషన్ ఇన్ వైర్‌లెస్ నెట్‌వర్క్స్" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేథమ్యాటిక్స్ రీసెర్చ్ డైరక్టర్ డాక్టర్ పీఎల్ఎన్ వర్మ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. సీతారాములు తన పరిశోధనలో భాగంగా మొత్తం 4 స్కూపస్ యూజీసీ కేర్ జర్నల్ పబ్లికేషన్ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ సంస్థల అధినేత లావు రత్తయ్య, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, విజ్ఞాన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనురాధ అభిందనలు తెలిపారు.

## జి.టి. ఎస్ ఎస్ ఎస్ సంస్థ ఆధ్వర్యంలో బోర్



పెనుగంచిప్రోలు ఫిబ్రవరి7 ప్రజాపాలనప్రతినిధి:జి.టి. ఎస్ ఎస్ ఎస్ సంస్థ ఆధ్వర్యంలో బోర్ ని గ్రామ స ర్పంచ్ వేల్పుల పద్మ కుమారిప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర ఖమ్మం జిల్లా బోనకల్లు మండల వాస్త వ్యులు పాస్టర్ భుంగా ఎర్నెస్ట్ పాల్ పాస్టర్ సంస్థ ద్వారాఈ బోర్లు పంపిణీ జరిగింది ఈ సందర్భంగా గ ఎర్నెస్ట్ పాల్ పాస్టర్ మాట్లాడుతూ పెనుగంచిప్రోలు . వత్సవాయిమధిర.ప్రాంతాలలో మా సంస్థల ద్వారా 13 చేతి బోర్లు వేయించటం జరిగిందని చెప్పారు ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి మాట్లా డుతూ జి టి ఎస్ ఎస్ ఎస్. ఇలాంటిసంస్థ పేద ప్రజల కోసం చేస్తున్న సేవలను పెనుగంచిప్రోలుగ్రామం తర పున వారి సేవలను మాధవ సేవ అనిగుర్తించి వారి సంస్థలకు ఎన్నడూ మరువలేని సేవల గా పరిజ్ఞానం లోకితీసుకోవాలి సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి అ న్నారు ఈకార్యక్రమంలో వారు సీనియర్ నాయ కు లుపెనుగంచిప్రోలు అభివృద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమార్ పాస్టర్ జోసెఫ్ పాల్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పేరెంట్స్ కమిటీల ఫెడరేషన్ ,చై ర్మన్ గా పెంటి శ్రీనివాస్ రావు




జగ్గయ్యపేట ఫిబ్రవరి7 ప్రజాపాలన ప్రతినిధి: ఆం ధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు జగన్ మోహన్ రెడ్డి విద్య కొరకు అనేక కార్యక్రమాలు రూపొందిస్తు న్నట్లు అందులో భాగంగా విద్యా నవరత్నాలు పేరు తో 9 అంశాలను స్కూల్ అభివృద్ధికి చర్యలు తీసు కున్నట్టు తెలిపారు రేపటి నుండి వివిధ స్కూల్ కాం ప్లెక్స్ ల పరిధిలో పేరెంట్స్ కమిటీ వారికి ఒకరోజు శిక్ష ణా కార్యక్రమాలు మొదలవు తున్నాయని తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమంలో" విద్యాబి నవరత్నాలు9 అం శాలను ప్రధానంగా రూపకల్పన చేశారు. ఇందులో ,అ మ్మ ఒడి, మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమా ణాల పెంపు,, ఇంగ్లీష్ మీడి యం పాఠశాలలు, మాతృ భాష వికాసం, మధ్యాహ్న భోజన పథకం ,ఉచిత పా ఠ్యపుస్తకాలు, నైపుణ్య అభివృద్ధి., ప్రైవేట్ విద్యా సం స్థల పై రెగ్యులేటరీ కమిషన్, పూర్తిస్థాయిలో ఉపాధ్యా యులు అధ్యాపకులు నియామకం, అనే తొమ్మిది న వ రత్నాలని ప్రతి పాఠశాల పరిధిలో నాడు నేడు కా ర్యక్రమంలో భాగంగా ప్రత్యేకించి రేపటి నుండి ది 8 మంగళవారం నుండి రాష్ట్రస్థాయిలో అన్ని స్కూల్ కాంప్లెక్స్ ల పరిధిలో ఒకరోజు శిక్షణ జరుగుతున్నట్టు ఈ శిక్షణా కార్యక్రమానికి పేరెంట్స్ కమిటీ అందరూ హాజరై వారి విధి విధానాలు తెలుసుకోవలసింది గా ఓ ప్రకటనలో కోరారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



నరసాపురం, ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) : విజన్ స్ప్రింగ్ సంస్థ ఆధ్వర్యంలో తెదేపా సీనియర్ నేత కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఆర్థిక సహకారంతో పట్టణంలోని 8 మరియు 9వ వార్డులలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నరసాపురం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి కంటి పరీక్షలను నిర్వహించి సుమారు150 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళను అందించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ తెదేపా నేత కొవ్వలి రామ్మోహన్ నాయుడు పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అవినాష్ డాక్టర్, డాక్టర్ కలేందర్, డాక్టర్ అపర్ణ, డాక్టర్ ఆదరణ, తెదేపా పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, 9వ వార్డు మాజీ కౌన్సిలర్ పెమ్మాడి శ్రీదేవి, సంకు భాస్కర్ నాయుడు, మల్లాడి మూర్తి, గునిశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 27 అంజుమన్ ఏ ఇస్లామిక్ నూతన కార్యవర్గానికి ఎన్నిక



పొన్నూరు ఫిబ్రవరి7( ప్రజాపాలన ప్రతినిధి) :ఈ నెల27 న పొన్నూరు అంజుమన్ ఎన్నికలు ఈ నెల ఎన్నికలు నిర్వహించిన ఎన్నికల నిర్వాహకులు అహ్మద్ పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఈ నెల 27 నూతన కార్యవర్గాన్ని ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.10 న నామినేషన్ 11 జాబితా ప్రకటన 12 న పరిశీలన ,13 నుంచి 15 వరకు ఉపసంహరణ 16 తుది జాబితా ప్రకటన 17 న గుర్తుల కేటాయింపు 27 న ఎన్నికలు నిర్వహిస్తారన్నారు.అనంతరం లెక్కించి ఫలితాలు ప్రకటిస్తామని వివరించారు.ఈ బసమావేశంలో ఖుద్స్ కరిముల్లా పాల్గొన్నారు.



## గం గం గణేశా" చిత్రం తో వస్తున్న ఆనంద్ దేవరకొండ!




విజయ్ దేవరకొండ సోదరుడు, నటుడు ఆనంద్ దేవరకొండ తదుపరి చిత్రం ఈరోజు అధికారికంగా ప్రకటించబడింది. గం గం గణేశా అనే టైటిల్‌తో రూపొందిన ఈ కొత్త చిత్రానికి ఉదయ్ శెట్టి రచన మరియు దర్శకత్వం వహిస్తున్నారు. ఆనంద్ దేవరకొండ కెరీర్‌లో ఇదే తొలి యాక్షన్ ఎంటర్‌టైనర్. సినిమాని ప్రకటించేందుకు మేకర్స్ టైటిల్ పోస్టర్‌ను విడుదల చేశారు. మరియు ఈ చిత్రం త్వరలో సెట్స్‌పైకి వెళ్తుందని ధృవీకరించారు. హైలైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్న ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు రానున్న రోజుల్లో వెల్లడి కానున్నాయి.

## 'బ్లడీ మేరీ' తో టాలెంటెడ్ బ్యూటీ డిజిటల్ ఎంట్రీ..!




'మెంటల్ మదిలో' సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన అందాల భామ నివేదా పేతురాజ్.. విభిన్నమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. 'చిత్రలహరి' 'బ్రోచేవారెవరురా' చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుని.. 'అల వైకుంఠపురములో' మూవీలో సెకెండ్ హీరోయిన్ గా నటించింది. ఆ తర్వాత 'రెడ్' 'పాగల్' వంటి సినిమాలలో నటించిన పేతురాజ్.. త్వరలో 'విరాటపర్వం' చిత్రంతో పలకరించబోతోంది. ఈ క్రమంలో ఇప్పుడు అమ్మడు "బ్లడీ మేరీ" అనే మూవీతో డిజిటల్ ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయింది.నివేదా పేతురాజ్ ప్రధాన పాత్రలో నటించిన "బ్లడీ మేరీ" చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన సోమవారం వెలువడింది. 'కార్తికేయ' 'ప్రేమమ్' 'సవ్యసాచి' వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ చందు మొండేటి.. ఈ వెబ్ మూవీతో ఓటీటీ స్పేస్ లో ఎంటర్ అవుతున్నారు. తెలుగు ఓటీటీ ఫ్లాట్ ఫార్మ్ ఆహాలో త్వరలోనే ఈ మూవీ విడుదల కానుంది.తాజాగా విడుదలైన 'బ్లడీ మేరీ' ఫస్ట్ లుక్ పోస్టర్ లో నివేదా పేతురాజ్ కోపంగా ఇంటెన్స్ గా చూస్తూ కనిపిస్తోంది. ఆమె ప్రపంచంతో పోరాడేంత శక్తిమంతమైన మహిళ అని.. చెడ్డ వాళ్లకు ఆమె మహా చెడ్డదని ఇందులో చెప్పబడింది. మేరీని కలవడానికి.. కలిసి తన గురించి తెలుసుకోడానికి సిద్ధంగా ఉండండని మేకర్స్ పేర్కొన్నారు. నివేదా ఒక వైవిధ్యమైన పాత్రతో ఓటీటీ స్క్రీన్ మీదకు రాబోతోందని పోస్టర్ చూస్తే అర్థం అవుతోంది.మేరీ తనలోని లోపాలను అధిగమించి తనకెదురైన సమస్యలతో ఎలా పోరాటం చేసింది?.. తన వారిని రక్షించుకోవడానికి ఎంత దూరం వెళ్ళిందన్నదే ఆసక్తికరమైన పాయింట్ తో దర్శకుడు చెందు మొండేటి "బ్లడీ మేరీ" చిత్రాన్నిసస్పెన్స్ థ్రిల్లర్ గా రూపొందించారని తెలుస్తోంది. ఇందులో కిరిటీ దామరాజు - రాజ్ కుమార్ కసిరెడ్డి - బ్రహ్మాజీ - అజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.ఆహా ఓటీటీ కోసం 'కుడిఎడమైతే' వంటి సక్సెస్ ఫుల్ వెబ్ సీరిస్ ను అందించిన పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ "బ్లడీ మేరీ" చిత్రాన్ని రూపొందించింది. టి. జి. విశ్వ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమాకు వివేక్ కూచిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరించారు. కీరవాణి తనయుడు కాలభైరవ సంగీతం సమకూర్చారు. కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీ అందించగా.. విప్లవ్ ఎడిటింగ్ వర్క్ చేసారు. త్వరలో ఆహాలో స్ట్రీమింగ్ కాబోతున్న ఈ సినిమాతో చెందు మొండేటి - నివేదా పేతురాజ్ ఓటీటీ ఎంట్రీ ఎలా ఉండబోతుందో చూడాలి.

## ప్రేమికుల రోజున సర్కారు వారి 'కళావతి' పాట..!




సూపర్ స్టార్ మహేష్ బాబు నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ "సర్కారు వారి పాట". పరశురామ్ పెట్లా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. 'భరత్ అనే నేను' 'మహర్షి' 'సరిలేరు నీకెవ్వరూ' వంటి హ్యాట్రిక్ హిట్స్ తర్వాత మహేష్ నుంచి రాబోతున్నఈ మూవీ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. సమ్మర్ కానుకగా మే 12న ఈ సినిమాని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఇప్పటికే 'సర్కారు వారి పాట' సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ - బ్లాస్టర్ - స్పెషల్ పోస్టర్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఈ క్రమంలో మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేయడానికి రెడీ అయిన మేకర్స్.. ఫిబ్రవరి 14న 'కళావతి' అనే ఫస్ట్ సింగిల్ ని రిలీజ్ చేస్తునన్నట్లు ప్రకటించారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ ఎస్ థమన్ స్వరపరిచిన ఈ మెలోడీ.. ప్రేమికుల దినోత్సవాన్ని మరింత స్పెషల్ గా మారుస్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు.'కళావతి' పాటకు సంబంధించి ఫిబ్రవరి 9 - 11 మరియు 14 తేదీలలో మరికొన్ని అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇకపోతే 'సర్కారు వారి పాట' చిత్రంలో మహేష్ బాబు సరికొత్త లుక్ లో కనిపించబోతున్నారు. మహానటి కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తోంది. సముద్ర ఖని - ప్రకాష్ రాజ్ - వెన్నెల కిషోర్ - సుబ్బరాజు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.మైత్రీ మూవీ మేకర్స్ - 14 రీల్స్ ప్లస్ - %+వీదీ% ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్స్ పై నవీన్ యెర్నేని - వై.రవిశంకర్ - రామ్ ఆచంట - గోపీచంద్ ఆచంట సంయుక్తంగా భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆర్. మది సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## ఏపీలో ఖిలాడీ ఆటలు సాగుతాయా..?




మాస్ మహారాజా రవితేజ నటించిన లేటెస్ట్ మూవీ "ఖిలాడి" ఫిబ్రవరి 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది. ప్రమోషనల్ కంటెంట్ తో మంచి హైప్ క్రియేట్ చేసిన ఈ సినిమా.. దీనికి తగ్గట్టుగానే ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. అయితే ఇప్పుడు కరోనా థర్డ్ వేవ్ ప్రతికూల పరిస్థితుల్లో సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాల్సి వస్తోంది.'క్రాక్' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న రవితేజ.. అదే ఏడాది సమ్మర్ లో "ఖిలాడీ" చిత్రాన్ని రిలీజ్ చేయాలని అనుకున్నారు. అయితే కరోనా మహమ్మారి ప్లాన్స్ అన్నీ తారుమారు చేసింది. షూటింగ్ కాస్త ఆలస్యం అవడంతో.. సరైన డేట్ కోసం వేచి చూసి వాలెంటైన్స్ వీక్ లో దించాలని నిర్ణయించుకున్నారు. కానీ ఇప్పుడు పెద్ద సినిమాల విడుదలకు అనుకూల పరిస్థితులేమీ లేవు.తెలంగాణాలో కోవిడ్ ఆంక్షలు లేనప్పటికీ.. ఆంధ్రప్రదేశ్ లో నైట్ కర్ఫ్యూ మరియు 50 పర్సంట్ ఆక్యుపెన్సీ నిబంధనలు కొనసాగుతున్నాయి. ఆక్యుపెన్సీ అనేది రవితేజ సినిమాకు పెద్దగా ఇబ్బంది లేకపోవచ్చు. ఎందుకంటే 'క్రాక్' సినిమా యాభై శాతం సీటింగ్ తోనే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. కానీ రాత్రిపూట కర్ఫ్యూ అనేది కచ్చితంగా ఇబ్బందే.నైట్ కర్ఫ్యూ వల్ల మూడు షోలు ప్రదర్శించడానికి మాత్రమే అవకాశం ఉంటుంది. సెకండ్ షోలు లేకపోతే వసూళ్లపై తీవ్ర ప్రభావం పడుతుంది. ప్రస్తుతానికి ఈ నెల 14 వరకు ఏపీలో నైట్ కర్ఫ్యూ అమలులో ఉండబోతోంది. ఆ తర్వాత పరిస్థితిని బట్టి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఒకవేళ సానుకూల నిర్ణయం వచ్చినా.. 11వ తేదీన థియేటర్లలోకి వచ్చే 'ఖిలాడీ' మొదటి నాలుగు రోజుల వసూళ్లకు దెబ్బే.ఒకవేళ షోల టైమింగ్స్ మార్చుకుంటే థియేటర్లలో నాలుగు షోలు వేసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే కొన్ని ఏరియాల్లో పలు థియేటర్లలో నాలుగు షోలు వేసేలాగా ప్లాన్ చేసుకుంటున్నారు. ప్రస్తుతానికైతే ఏపీ రీజియన్ లో ఇంకా ఖిలాడీ బుకింగ్స్ ఓపెన్ కాలేదు. మరి రోజుకు ఎన్ని ఆటలు ప్రదర్శిస్తారు? అనే దానిపై త్వరలోనే స్పష్టత వస్తుందేమో చూడాలి.ఇకపోతే 'ఖిలాడీ' చిత్రాన్ని మరో వారం వాయిదా వేసే విషయాన్ని పరిశీలించాలని రవితేజ మేకర్స్ కు సూచించారనే టాక్ ఉంది. అయితే ఫిబ్రవరి 25న అర డజను క్రేజీ సినిమాలు షెడ్యూల్ చేయబడి ఉన్నాయి. ఈ నెల 18న రిలీజ్ చేస్తే సినిమా రన్ వారానికే పరిమితం అవుతుంది.. అదే 11న విడుదల చేస్తే రెండు వారాల పాటు సినిమా థియేటర్లలో ఉంటుందని మేకర్స్ ఆలోచించిస్తున్నారట. అందులోనూ 'ఖిలాడీ' చిత్రాన్ని తెలుగుతోపాటుగా హిందీలోనూ రిలీజ్ చేస్తున్నారు. పెన్ స్టూడియోస్ వారు ఇప్పటికే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన ఇచ్చారు. జయంతి లాల్ నిర్మించిన 'గంగూబాయి' చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో ఫిబ్రవరి 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇవన్నీ పరిగణలోకి తీసుకొని ఏపీలో పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా రవితేజ చిత్రాన్ని ముందుగా ప్రకటించిన తేదీకే రిలీజ్ చేయాలని డిసైడ్ అయ్యారట.తక్కువ టికెట్ ధరలు ఉన్నా కంటెంట్ బాగుంటే వసూళ్లు వస్తాయని 'బంగార్రాజు' సినిమా ప్రూవ్ చేసింది.

ఇప్పుడు టైమింగ్స్ అడ్జస్ట్ చేసి 'ఖిలాడీ' సినిమా నాలుగు షోలు ప్రదర్శిస్తే నష్టాలు లేకుండా బయటపడొచ్చు. ఇకపోతే ఫిబ్రవరి 11న రవితేజ సమర్పిస్తున్న 'ఎఫ్ ఐ ఆర్' అనే తమిళ డబ్బింగ్ సినిమా కూడా రిలీజ్ అవుతోంది. ఇలా ఒకేరోజు మాస్ రాజా నటించిన సినిమాతో పాటుగా ఆయన ప్రెజెంట్ చేస్తున్న మూవీ కూడా థియేటర్లోకి వస్తుండటం విశేషం.

## రామ్ చరణ్ తో కొరటాల శివ సినిమా ఫిక్స్ ?



క్లాస్ డైరెక్టర్ కొరటాల శివ, మెగా పవర్ స్టార్ 'రామ్ చరణ్'తో సినిమా చేయనున్నాడని వార్తలు వస్తున్నాయి. ఎన్టీఆర్ తో సినిమా పూర్తి అయిన తర్వాత, కొరటాల చరణ్ తో సినిమా ప్లాన్ చేస్తాడట. రచయితగా ఉన్న సమయలోనే చరణ్ కి కొరటాల ఓ కథ చెప్పాడని, ఆ కథనే ఇప్పుడు సినిమాగా చేయాలనుకుంటున్నాడని రూమర్స్ వినిపిస్తున్నాయి. నిజానికి మిర్చి సినిమా తర్వాతే.. వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా రావాలి.కానీ, అప్పుడు సినిమా స్టార్ట్ అయి ఆగిపోయింది. మొత్తానికి చాలా గ్యాప్ తర్వాత ఈ కాంబినేషన్ ఫిక్స్ అయింది. అన్నట్టు కొరటాల ఇండ్రస్ట్రీలో ఉన్న ప్రతి స్టార్ హీరోతోనూ ఓ సినిమా చేయాలని ప్లాన్ చేసుకున్నాడు. అందుకే, జూనియర్ ఎన్టీఆర్ తో చేయబోయే సినిమా అనంతరం, కొరటాల చరణ్ తోనే సినిమా చేస్తున్నాడట. మరి హీరోల ఇమేజ్ ను బట్టి కథలు రాసే కొరటాల, చరణ్ కోసం ఎలాంటి కథ రాశాడో. ఏది ఏమైనా వీరి కలయికలో వచ్చే సినిమా పై భారీ అంచనాలు ఉంటాయి.

## హరి హర వీరమల్లు కోసమేనా పవన్ ఇలా..!



పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో ఉన్నా కూడా ఏమాత్రం ఆయన గ్లామర్ తగ్గలేదు అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. రాజకీయాల్లో భాగంగా ఎప్పుడు మీడియా ముందుకు రావడం చేస్తున్నాడు. సినిమా తారలు ఎప్పుడు మీడియా ముందుకు రావడం వల్ల ఇమేజ్ తగ్గే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం ఉంది. కాని పవన్ కళ్యాణ్ ఎప్పుడు రాజకీయ కార్యక్రమం లేదా మరే కార్యక్రమం కోసం వచ్చినా కూడా ఆయన లుక్ గురించి క్రేజీగా చర్చించుకోవడం మనం చూస్తూనే ఉన్నాం.తాజాగా పవన్ కళ్యాణ్ ముచ్చింతల్ లో ఏర్పాటు చేసిన సమతా మూర్తి విగ్రహంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన లుక్ అందరిని ఆకట్టుకుంది. ఇటీవల పవన్ కళ్యాణ్ కు సంబంధించిన ప్రతి సమావేశంలో కూడా లుక్ చాలా కూల్ గా ఉందంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.భీమ్లా నాయక్ సినిమాను పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ త్వరలోనే హరి హర వీరమల్లు సినిమా సూటింగ్ లో జాయిన్ అవ్వబోతున్నాడు. కనుక కాస్త జుట్టు పెంచి లుక్ ను మార్చుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ కొత్త తరహా లుక్ ఖచ్చితంగా హరి హర వీరమల్లు కోసం అంటూ అభిమానులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.దర్శకుడు క్రిష్ హరిహర వీరమల్లు సినిమాకు సంబంధించిన షూటింగ్ ఇప్పటికే సగం పూర్తి చేశాడు. బ్యాలన్స్ వర్క్ ను మార్చి లో పూర్తి చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ ను ఈ లుక్ లో చూసిన అభిమానులు ఖచ్చితంగా హరి హర వీరమల్లు సినిమాలో ఆయన లుక్ మరో లెవల్ లో ఉండటం ఖాయం అన్నట్లుగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ లో పోలీస్ గా కనిపించబోతున్నాడు. ఇక భీమ్లా నాయక్ సినిమాలో మొఘలాయిల కాలంలోని ఒక దొంగ పాత్రలో కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ ఇప్పటి వరకు ఇలాంటి ఒక పీరియాడిక్ సినిమాను చేయలేదు. కనుక ఈ సినిమా ఆయన అభిమానులకు చాలా ప్రత్యేకం అనడంలో సందేహం లేదు.సినిమా షూటింగ్ ను చకచక పూర్తి చేసి ఇదే ఏడాది ద్వితీయార్థం లో విడుదల చేయాలనే పట్టుదలతో క్రిష్ వర్క్ చేస్తున్నాడు. మరి ఆయన భావించినట్లుగా ఈ ఏడాదిలో సినిమా ను విడుదల చేయడం సాధ్యమా అనేది చూడాలి. ఎందుకంటే పవన్ కళ్యాణ్ రాజకీయాల తో బిజీగా ఉండటంతో పాటు కరోనా వల్ల అనుకున్న ప్రకారం షెడ్యూల్స్ జరగక పోవచ్చు అనేది ఇండస్ట్రీ వర్గాల టాక్.అందుకే విడుదల విషయంలో కాస్త అటు ఇటు అయ్యే అవకాశం ఉందంటున్నారు. ఎప్పుడు విడుదల అయినా కూడా హరి హర వీరమల్లు సినిమా మరో రేంజ్ ఎంటర్ టైన్మెంట్ ను అభిమానులకు అందిస్తుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com